1
నవతెలంగాణ
హైదరాబాద్
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

డా.రాజశేఖర్ కొప్పుల సేవలు అసాధారణం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డా.రాజశేఖర్ కొప్పుల సేవలు అసాధారణమని 2002 నుంచి రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ రాజశేఖర్ కొప్పుల ఉస్మానియా వైద్య కళాశాల సంఘం సత్కరించింది. విశిష్ట పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ రాజశేఖర్ కొప్పుల తన అత్యుత్తమ వైద్యసేవలే కాకుండా వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా సామాజిక స్పృహకు విశేష కృషి చేశారు. కోఠిలోని పూర్వవిద్యార్థుల భవనంలో సీనియర్ డాక్టర్లు, కన్సల్టెంట్లు, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, జూనియర్ డాక్టర్ల సంఘం సభ్యులు ఆయన ప్రస్థానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ కొప్పుల సమాజానికి చేసిన అమూల్యమైన సేవలను గుర్తించి శ్రీ చంద్రశేఖర్ తివారీ, రాణి రుద్రమ తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. డాక్టర్ రాజశేఖర్ కొప్పుల సన్మాన కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ రెడ్డి, నీరజ పాల్గొన్నారు. 200 మందికి పైగా సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

ఇఫ్తార్ విందు..



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ ప్రిన్స్ హాల్ రాజా సినిమా కేంద్రంలో ఇమ్రాన్ ఖాన్ షకీల్ అహ్మద్ మహమ్మద్ సర్ఫుద్దీన్, అబ్దుల్ కలీం, ఎస్ఏ ఉద్దీన్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ కన్వీనర్ కో కన్వీనర్ లు వల్లభనేని ప్రసాద్ కాటామోని వెంకటేశులు, చిరంజీవి, నవాజ్ ఖాన్ ఇఫ్తార్ విందులో హాజరయ్యారు.



గ్రేటర్‌లో ఒళ్లు గగుర్పొడిచే దారుణాలు

- అత్యాధునిక టెక్నాలజీ, సీసీ కెమెరాలున్నా..
- నగరంలో మరో దారుణ హత్య





నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్‌లో ఒళ్లుగగుర్పొడిచే దారుణ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణలో గ్రేటర్ హైదరాబాద్‌లో అత్యాధునిక టెక్నాలజీని, వేలాది సీసీ కెమెరాలను, భారీ నిఘాను ఉపయోగిస్తున్నా ఆశించిన తీరులో ఫలితాలు రావడం లేదు. ప్రతి రోజు ఎక్కడోచోట దారుణ హత్య, లైంగిక వేదింపులు, పాతకక్షలతో కొందరు దారుణాలకు ఒడిగడుతుంటే, మరి కొందరు ప్రేమవ్యవహారం, కక్షలు, ప్రతీకారాలతో రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలో నడీరోడ్లపై హత్యలు, లైంగిక వేధింపుల సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దాంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా గాంధీ భవన్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సమీపంలోని మనోరంజన్ కాంప్లెక్స్ వెనుక ఓ గుర్తు తెలియని మతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఆ వ్యక్తిని బండరాళ్లతో కొట్టి చంపినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇదిలావుండగా చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో ఓ లాయర్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయేల్‌ను దస్తగిరి అనే నిందితుడు కత్తితో పొడిచి న్యాయవాదిని దారుణంగా హత్యచేసిన సంఘటన సంచలనం రేపింది.

కారుతో ఢీకొట్టడంతో కిందపడిన ...

పాత కక్షలతో ఎల్బీనగర్ ఠాణా పరిధిలో ఓ వ్యక్తిని హత్యచేసిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాలకు చెందిన బొడ్డు మహేశ్(31) ఎల్బీనగర్ భరత్ నగర్‌లో ఉంటూ ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నాడు. రెండేళ్లక్రితం తట్టిఅన్నారానికి చెందిన స్నేహితుడు నాగరాజు పెళ్లి బరాత్‌కు వెళ్లాడు. నాగరాజు స్నేహితుడైన మీర్‌పేట నందిహిల్స్‌కు చెందిన పగిళ్ల పురుషోత్తం సైతం హాజరయ్యాడు. బరాత్‌లో వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. పురుషోత్తం బీరు సీసాతో కొట్టడంతో మహేశ్ తలకు గాయాలయ్యాయి. హత్యాయత్నం కేసు నమోదైంది. గతేడాది డిసెంబరు 20న వీరిద్దరూ రంగారెడ్డి జిల్లా కోర్టుకు హాజరు కావాల్సి ఉండగా.. అదే రోజు మహేశ్ అతని అనుచరులు.. పురుషోత్తం, అతని స్నేహితులైన రాము, నాగరాజులపై కొడవళ్లతో దాడిచేశారు. చైతన్యపురి పోలీసులు మహేశ్, అతని అనుచరులను అరెస్టుచేశారు. 20రోజుల క్రితం మహేశ్ జైలునుంచి విడుదలయ్యాడు. మహేశ్ తిరిగి తనపై దాడిచేస్తాడనే భయంతో అతడిని చంపాలని పురుషోత్తం నిర్ణయించుకున్నాడు. శనివారం అర్ధరాత్రి 12.30గంటల సమయంలో కారులో అనుచరులతో కలిసి మహేశ్‌ను అనుసరించాడు. శివగంగకాలనీ మీదుగా భరత్ నగర్‌కు బైక్‌పై వెళ్తుండగా వెనకనుంచి కారుతో ఢీకొట్టారు. కిందపడగానే గొడ్డలి, కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఇదిలావుండగా కొద్దిరోజుల క్రితం మరో సంఘటనలో తండ్రిని కుమార్తె క్రూరంగా చంపిన విషయం నగరంలో సంచలనం రేపింది. పనికెళ్లి రాత్రిపూట ఎందుకు ఆలస్యంగా వస్తున్నావని తండ్రి ప్రశ్నించిందకు తండ్రిని క్రూరంగా హత్య చేసింది. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్‌లోని అంబర్‌పేట, తులసీరామ్‌నగర్‌లో చోటుచేసుకుంది.

ఎంఎంటీఎస్ రైలులో యువతిపై లైంగికదాడికి యత్నం

ఎంఎంటీఎస్ రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు లైంగికదాడికి ప్రయత్నించిన విషయం సంచలనం రేపింది. అనంతపురం జిల్లాకు చెందిన యువతి (23) మేడ్చల్‌లో ఓ ప్రయివే సంస్థలో ఉద్యోగం చేస్తోంది. తన సెల్‌ఫోన్ మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వెళ్లి పని ముగించుకుంది. అనంతరం ఎంఎంటీఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. ఆ బోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్ స్టేషన్‌లో దిగిపోయారు. బోగీలో యువతి ఒక్కతే ఉండగా ఓ యువకుడు (25) ఆమెపై లైంగిక దాడికి యత్నించాడు. అతని నుంచి తప్పించుకునేందుకు బాధితురాలు రైలు నుంచి బయటకు దూకేసింది.

బాలీవుడ్ నటిపై దాడి

హైదరాబాద్ నగరంలో బాలీవుడ్ నటిపై దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ముంబయిలో ఉంటున్న ఓ బాలీవుడ్ /టీవీనటి(30)కి ఈ నెల 17న హైదరాబాద్‌కు చెందిన ఓ స్నేహితురాలు ఫోన్ చేసి షాప్ ప్రారంభోత్సవానికి అతిథిగా రావాలని, పారితోషికం చెల్లిస్తామని ఆహ్వానించింది. దాంతో హైదరాబాద్‌కు వచ్చిన అపార్ట్‌మెంట్‌లో ఉంది. నటివెళ్లిన అపార్టుమెంట్‌లోకి ఇద్దరు మహిళలు, మరో ముగ్గురు పురుషులు కలిసి నటి ఉన్న గదిలోకి వెళ్లారు. తమతో గడపాలని ఒత్తిడి తెచ్చారు. ఎదురుతిరిగిన ఆమెపై దాడి చేశారు. బాధితురాలు గట్టిగా అరిచి పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించగానే ముగ్గురు పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదుతో మాసబ్‌ట్యాంక్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఇదిలా వుండగా నీలి చిత్రాల్లో నటిస్తే లక్షలు వస్తాయని ఓ కేటుగాడు వివాహితను మాయమాటలతో నమ్మించారు. వెబ్‌సైట్ వాళ్లు తనకు బాగా తెలుసని, ముఖానికి స్కార్ఫ్ కట్టుకుని నటిస్తే పది లక్షలు ఇస్తారని నిందితుడు చెన్నకేశవ బలవంతం చేశాడు. ఆర్థిక అవసరాల రీత్యా సరేనని చెప్పింది. నగరంలోని పంజాగుట్టలో ఉన్న ఓ ప్రముఖ హోటల్‌కు పిలిపించిన నిందితుడు కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఇచ్చాడు. ఆమె మత్తులోకి జారుకున్నాక నగ్నంగా వీడియోలు తీశాడు. దుర్మార్గుడు. మత్తు నుంచి తేరుకున్నాక ఆ వీడియోలను చూపించి వివాహితనే నిందితుడు బ్లాక్ మెయిల్ చేశాడు.

జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న పథకాలు భేష్



- అభిప్రాయపడ్డ ట్రైనీ ఐఏఎస్‌లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ ద్వారా నగరంలో అమలు చేస్తున్న వివిధ పథకాలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దోహద పడుతున్నాయని ట్రైనీ ఐఏఎస్‌లు అభిప్రాయపడ్డారు. 2023 సంవత్సరంలో ఐఏఎస్ లుగా ఎంపికై తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపు అయిన ట్రైనీ ఐఏఎస్‌లు పలు జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా పని చేసి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి పురపాలక, పట్టణాభివద్ధి శాఖకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రజలకు అందిస్తున్న సేవలు, సంస్థ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల గురించి జీహెచ్ఎంసీకి వచ్చిన ట్రైనీ అధికారులకు కూకట్‌పల్లి జోనల్ అధికారి అపూర్వ చౌహాన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శానిటేషన్, భవన నిర్మాణ వ్యర్థాలు (సీ అండ్ డి), హెల్త్, వెటర్నరీ, ఎంటమాలజీ, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఎస్.ఎన్.డీ.పీ, ఎస్.ఆర్.డీ.పీ, సీ.ఆర్.ఎం.పీ పథకాలు, రెవెన్యూ, యుబీడీ, స్పోర్ట్స్, డబుల్ బెడ్ రూం ఇండ్లు, నాలా పూడికతీత, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్, స్ట్రీట్ లైట్ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్‌తో పాటుగా వికారాబాద్ జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా పని చేసిన మిస్ ఉమా హారతి, నారాయణ పేట్ లో పనిచేస్తున్న మిస్ గరిమ నారుల, ఈ ఈ యస్ఎస్‌డీ మనోజ్ (సంగారెడ్డి), అజయ్ యాదవ్ (కరీంనగర్), సాకేత్ కుమార్ (నిజామాబాద్), అభిగ్యాన్ మాల్వియా (ఆదిలాబాద్), మణాల్ శ్రేష్ఠ (ఖమ్మం జిల్లా) అసిస్టెంట్ కలెక్టర్లు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోర్స్ డైరెక్టర్ డా.కందుకూరి ఉషా రాణి, జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ముఖ్యమైన పండుగలకు సెలవులివ్వాలి

సీఐటీయు నగర ఉపాధ్యక్షులు జి.రాములు, నగర సహాయ కార్యదర్శి సి.మల్లేష్



నవతెలంగాణ-అంబర్‌పేట

జీహెచ్ఎంసీ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకి ముఖ్యమైన పండుగలకు సెలవులు ఇవ్వాలని సీఐటీయు నగర ఉపాధ్యక్షులు జి.రాములు, నగర సహాయ కార్యదర్శి సి.మల్లేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జీహెచ్ఎంసీ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ముఖ్యమైన పండగలప్పుడు ప్రభుత్వం సెలవు ఇవ్వాలని అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు నగర ఉపాధ్యక్షులు జి.రాములు, నగర సహాయ కార్యదర్శి సి.మల్లేష్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 18,600 మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తునామని ఎక్కువ శాతం మంది మహిళా కార్మికులు ఉన్నారని ముఖ్యమైన పండుగలు బోనాలు, దసరా, దీపావళి, సంక్రాంతి, శివరాత్రి, ఉగాది, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంగా మున్సిపల్ స్వీపర్స్‌ని సెలవులు ఇవ్వాలని కోరారు. తమ ఇండ్లల్లో పనులు చేసుకునేది మహిళలే కావున కుటుంబ సభ్యులు, పిల్లలతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పండుగల సందర్భంగా ఒక్క పూట 10 గంటలకు అటెండెన్స్ తీసుకుని సెలవు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి కృషి



- జోనల్ కమిషనర్ టి. వెంకన్న

నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. ఆయన పర్యవేక్షణలో చాంద్రాయణగుట్ట నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్రమ నిర్మాణాల, ఇంజనీరింగ్ సమస్యపై పలు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. అందిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ కమిషనర్ శంకర్ సింగ్, వెటిర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ఏయంసీ రాజారావు, టౌన్ ప్లానింగ్ సీటి ప్లానర్ మహమ్మద్ అబ్దుల్ మాజీద్, ఎలక్ట్రికల్ ఈ ఈ రామారావు, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో చర్చలు జరపాలి

జస్టిస్ చంద్ర కుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ అడ్వకేట్ బేల బాటియా, చెరుకు సుధాకర్



నవతెలంగాణ-ముషీరాబాద్

కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో చర్చలు జరపాలని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. (శాంతి చర్చల కమిటీ) ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ అడ్వకేట్ బేల బాటియా, చెరుకు సుధాకర్ హాజరై మాట్లాడుతూ మావోయిస్టుల నెపంతో ఆదివాసులు జీవించే హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు సుమోటో విచారణకు చేపట్టాలని కోరారు. చత్తీస్ ఘడ్ మరణకాండపై ఆదివాసీ, హక్కుల సంఘాలు, పౌర, ప్రజాస్వామిక సంఘాల రిపోర్టులు ఆధారంగా సుప్రీంకోర్టు చర్య తీసు కోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో రగులుతున్న హింసా కాండకు గల కారణాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గవాయి నాయకత్వంలో మణిపూర్‌కు వెళ్లారు కానీ, హింసతో రగులుతున్న దండకారణ్యంలోని బస్తీర్ సందర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత గిరిజన మహిళపై జరుగుతున్న అక్రమ దాడులను వ్యతిరేకించాలన్నారు. ఒకవేళ యుద్ధ వాతావరణంలో ఆపకుండా శాంతి చర్చలు జరుపుకుంటే అమాయక ఆదివాసులు బలవుతున్నారని, అదేవిధంగా కొనసాగితే ప్రజల నుండి తిరుగుబాటు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు నాయకులు, కందిమల్ల ప్రతాపరెడ్డి, జర్నలిస్టు దుర్గా ప్రసాద్, మాజీ మావోయిస్టు సీసీఎం జంపన్న, ఎంపీఎస్ ఫౌండేషన్ ఆర్.వెంకట్‌రెడ్డి, రచయిత అనిశెట్టి సాయికుమార్, జి .రాములు, తదితరులు పాల్గొన్నారు.

'సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలి'



- నిజాం కళాశాల విద్యార్థుల ఆందోళన

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గత మూడు నెలలుగా డిగ్రీ థర్డ్ ఇయర్ 5వ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయకుండా కళాశాల యజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని కళాశాల విద్యార్థులు ఆరోపించారు. సోమవారం హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ ఎదుట విద్యార్థులంతా బైఠాయించి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వెంటనే ఫలితాలు విడుదల చేయాలని, లేకపోతే పైచదువులకు ఇబ్బంది అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెలలో పీజీ ఎంట్రెన్స్ ఉందని, అప్పటి వరకు ఫలితాలు విడుదల చేయకపోతే ఎలా అని విద్యార్థులు ప్రశ్నించారు. ఈ విషయంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంటనే స్పందించాలని, లేకపోతే కళాశాల బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. సుమారు 5 గంటల పాటు విద్యార్థులు ఆందోళన చేస్తుండగా కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఏ.వి.రాజశేఖర్ విద్యార్థుల వద్దకు వచ్చి ఆందోళనను విరమించాలని కోరారు.కొన్ని సాంకేతిక సమస్యల వల్ల ఫలితాల విడుదలకు జాప్యం జరుగుతుందని ఆయన చెప్పారు. వచ్చే నెల 7వ తేదీలోగా ఫలితాలను విడుదల చేస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనను విరమింపజేశారు.

రవాణా రంగ కార్మికుల హామీలను అమలు చేయాలి

- ఐఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డి పిలుపు మేరకు ప్రయివేట్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామకృష్ణారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణగూడ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కార్మికుల కృషి ఎంతో ఉందని గుర్తుచేశారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12వేలతో పాటు రవాణా రంగ కార్మి కుల సంక్షేమబోర్డు, ఆటోనగర్ ఏర్పాటు చేసి కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులతో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్యాబ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కందుల ఉపేందర్, ఆటో యూని యన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎస్. దయానంద్, యూనియన్ నాయ కులు అంబదాసు, నాగరాజు, నాగ మల్లయ్య, జానయ్య, కనకయ్య, రఫీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యా రంగాన్ని పటిష్టపరుచుకుందాం



- నిజాం కళాశాలలో భగత్ సింగ్ 94వ వర్ధంతి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నిజాం కళాశాలలో పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.దుబ్బ రంజిత్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ప్రధాతలుగా నిలిచిన గొప్ప వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు తమ నూనూగు మీసాల యవ్వనంలో బ్రిటిష్ పాలనను దిక్కరిస్తూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన గొప్ప చరిత్ర వారి సొంతమన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ నేటి యువతరం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాల ఆవరణ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నినాదాలు ఇవ్వకూడదని యూనివర్సిటీ వీసీతో ఒక సర్క్యులర్‌ను జారీ చేయించిన విధానాన్ని తప్పుబడుతూ వెంటనే ఈ సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు కోరుకున్న సమసమాజ స్థాపన కోసం విద్యార్థులందరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు గౌతమ్, రహీం, సాయికిరణ్, వంశీ, కిషోర్, ఉమేష్, సాయి, కిషోర్, రాజేష్, కిరణ్, సోమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్.కృష్ణయ్యపై జాజుల చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి'

- పలు బీసీ విద్యార్థి, యువజన సంఘాల హెచ్చరిక



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యపై ఇటీవల బీసీ నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే జాజులకు దేహశుద్ధి, రాళ్ళ దాడి తప్పదని పలు బీసీ విద్యార్థి, యువజన సంఘాలు హెచ్చరించాయి. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి యువజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్, బీసీ నేత ర్యాగ రమేష్ మాట్లాడుతూ వేలాది ఉద్యమాలు చేసి, జీవోలను తీసుకువచ్చి కోట్లాది మందికి విశేషమైన సేవలు అందించిన ఆర్.కృష్ణయ్యను బీసీ నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించడం సిగ్గుచేటని విమర్శించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ఒక సమావేశంలో తన స్థాయికి మించి ఆర్.కృష్ణయ్యపై తప్పుడు ఆరోపణలు చేశారని, భవిష్యత్తులో ఇలాంటివి తప్పుడు వ్యాఖ్యలు చేస్తే దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు. జాజుల వెంటనే ఆర్.కృష్ణయ్యకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘం అధ్యక్షులు చెరుకుల రాజేందర్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, బీసీ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు నిఖిల్, బీసీ యువజన సంఘం నాయకులు బడేసాహెబ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని అంబర్‌పేట డివిజన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నరేష్ గౌడ్ దీపక్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగ భూషణం చారి, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ యశ్వంత్, దయాకర్ యాదవ్, వెంకట్ స్వామి, శ్రీకాంత్, గడ్డం భాస్కర్ గౌడ్, యాదగిరి, మనోజ్ యాదవ్, ఎస్ ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-అంబర్‌పేట**

నాయకుల అరెస్టు సరికాదు..

- సీఐటీయూ జోన్ కమిటీ



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆశాల న్యాయమైన డిమాండ్ కోసం పోరాటం చేస్తున్న కార్మిక నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆసందర్భంగా సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్, రామ్ కుమార్‌లు మాట్లాడుతూ.. పారితోషకాలతో జీవనం గడుపుతున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారికి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని పోరాటం చేస్తున్న క్రమంలో నాయకులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా పండుగలు చేసుకోవాలి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నవతెలంగాణ-అంబర్‌పేట



కులమతాలకు అతీతంగా శాంతియుతంగా పండుగలు చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ ఓవైసీ నగర్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, సీఐ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా రోజా ఉండడం వారికి తోచిన విధంగా పేద ప్రజలకు సహాయం చేయడం, కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులంతా ప్రతి పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా కలిసి మెలసి జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక బస్తీ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, అఫ్రోజ్ పటేల్, అమీర్, మోసిన్, సంతోష్ చారి, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన శ్లోకా హై స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకల్లో నిర్వహించిన కల్చరల్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారి వర్షిత

నవతెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

బండి సంజయ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి



- ఓయూ బీఆర్‌ఎస్వీ

నవతెలంగాణ-ఓయూ

ఓయూ పోలీస్ స్టేషన్‌లో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై చేసిన అనుచిత, నిరూపణలేని వ్యాఖ్యలను సోమవారం ఓయూ బీఆర్‌ఎస్వీ నాయకులు ఖండిస్తూ ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండి సంజయ్ మీరు ఒక ప్రజా ప్రతినిధిగా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ రాష్ట్రాని ఎంతో అభివృద్ధి చేసిన కేసీఆర్‌పై అనుచిత వాఖ్యాలు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, కాటం శివ, శీను నాయక్, కొంపల్లి నరేష్, నాగేందర్ రావు అవినాష్, సాయి గౌడ్, సంజు, దినేష్, పాల్గొన్నారు.

షేర్ గల్లీలో ఘనంగా ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-కంటోన్మెంట్

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్‌పల్లి షేర్ గల్లీ ఫాతిమా మసీదు సమీపంలో సోమవారం రాత్రి ఆల్తాఫ్ రాజా టీమ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ రియాజ్, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ హాజరయ్యారు. పండ్లు, ఫలాలతో ఉపవాస దీక్షను విరమింపజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం నేపథ్యంలో ముస్లీం సోదరులు నెల రోజులపాటు ఉపవాసాలు పాటించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇజాజు బాయ్, మిరాజ్, షరీఫ్, బుర్రి యాదగిరి, ఇలియాజ్ బెగ్, నదీమ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండగులు యాదగిరి, రాజేందర్, అస్లాం, మల్లికార్జున యాదవ్, అంజద్ భాయ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

త్యాగాలకు కాంగ్రెస్ ప్రతిరూపం



- ఎమ్మెల్యే శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ త్యాగాలకు ప్రతిరూపమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి ఆధ్వర్యంలో మడ్ ఫోర్ట్ వైస్రాయ్ గార్డెన్‌లో సోమవారం జై బాపు- జై భీమ్- జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ అని, దేశానికి రాజ్యాంగాన్ని అందించింది డా బీఆర్ అంబేద్కర్ అని, కాంగ్రెస్ త్యాగాలకు ప్రతిరూపమని అన్నారు. కాంగ్రెస్ కులగణన, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ఇలాంటి చరిత్మకమైన నిర్ణయాలు తీసుకుంటుందని, ఆ విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. విజయాలు సాధించగలమని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ విజయం సాధించి అధికారంలో ఉంటేనే ప్రజాసేవ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్షా రెడ్డి, పెద్ద సంఖ్యలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిగా ఉండి కౌన్సిలర్ స్థాయి వ్యాఖ్యలు



- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

బండి సంజయ్ కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి కౌన్సిలర్ స్థాయి వాక్యాలు చేయడం ఎవరి మెప్పు కోసమని, అవగాహనలేమీతో బాధ్యత రహితంగా మాట్లాడడం తగదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు మన్నే గోవర్ధన్ రెడ్డి, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌లతో కలిసి అన్నారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి పదవికి ఆయన అనర్హుడుగా ప్రకటించాలని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన నిరాధారమైనవని, ఆరోపణలనూ తప్పుపట్టారు. బండి సంజయ్ ఎవరో మెప్పు కోసం ఇలాంటి వాక్యాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు సైడ్ పాన్ గుట్కా సేవించే వ్యక్తిలా బండి వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం కాదని తెలిపారు. భారత పార్లమెంటు ప్రతిష్ట దెబ్బతీసేలా మాట్లాడుతున్న బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కండ్లల్లో ఆనందం కోసమే ఈ తాపత్రయం అంతా అని అన్నారు. బండి గెలుపుకు కోసం పాక్షికంగా సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ రుణం తీర్చుకునేందుకే కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

ఏప్రిల్ 7 నుంచి స్పోర్ట్స్ మీట్

- జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మీడియా ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బందికి క్రీడా పోటీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఏప్రిల్ 7 నుంచి 10 వరకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్టు స్పోర్ట్స్ అదనపు కమిషనర్ యాదగిరి రావు తెలిపారు. ఈ ఈవెంట్‌లో 150 మంది కార్పొరేటర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు/సిబ్బందికి క్రీడా పోటీలు ఉంటాయన్నారు. మహిళలు, పురుషుల కేటగిరిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ క్రీడా పోటీలు విక్టరీ ప్లే గ్రౌండ్, ఉప్పల్ స్టేడియంలో 07-04-2025 నుంచి 10-04-2025 వరకు ఉదయం, సాయంత్రం సెషన్లలో జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని లీగ్ మ్యాచ్‌లు 09-04-2025 నాటికి పూర్తి చేయడం జరుగుతుందని, ఫైనల్స్ 10-04-2025న జరుగుతాయని తెలిపారు. ఆయా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు టీంలకు ప్రథమ, ద్వితీయ, తతీయ నగదు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి బహుమతి రూ. 10,000, రెండో బహుమతి - 6,000, మూడో బహుమతి -3,000 అందజేస్తారని తెలిపారు. ఆయా క్రీడల్లో ఆసక్తి గలవారు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

క్రీడల వివరాలు

- కబడ్డీ (పురుషులు) - విక్టరీ ప్లే గ్రౌండ్
- క్రికెట్ (పురుషులు) - డీఆర్ఎఫ్ ట్రైనింగ్ సెంటర్ గ్రౌండ్, ఫతుల్లా గూడ, నాగోల్
- వాలీబాల్ (పురుషులు) - విక్టరీ విక్టరీ ప్లే గ్రౌండ్
- చెస్ (పురుషులు అండ్ మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
- షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు అండ్ మహిళలు) - ఉప్పల్ ఇండోర్ స్టేడియం
- మ్యూజికల్ చెయిర్ (మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
- టెన్నికాయిట్ (మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
- క్యారమ్స్ (పురుషులు అండ్ మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
- లెమన్ అండ్ స్పూన్ రేస్ - విక్టరీ ప్లే గ్రౌండ్
- అథ్లెటిక్స్ - విక్టరీ ప్లే గ్రౌండ్

ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేయొద్దు

- న్యాయవాది అశోక్ కుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేయకుండా ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఖర్చు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయవాది అశోక్ కుమార్ కోరారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల పన్నులతో కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిచ్చిన పన్నులను తిరిగి వారికి ఖర్చు చేయడానికి ఉన్న సమస్యలేమిటో ప్రజలకు తెలపాలని ప్రశ్నించారు. నిరుపేద ప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక వస్తువులు కొనుగోలు చేస్తూ పన్నులు చెల్లిస్తున్న వారికి ఒక ఫరం సంస్థ లేకపోవడంతో తిరిగి పన్నులను రాబట్టుకోలేకపోతున్నారని అటువంటి వారికి ప్రభుత్వం అవగాహన కల్పించి వారి కొరకు ఓ ప్రత్యేక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మంచినీటి వృధాపై ప్రయివేటు సంస్థల పెత్తనం లేకుండా సముద్రంలోవృధాగా పోతున్న 200 టీఎంసీలను ప్రభుత్వం కాపాడుకోవాలన్నారు.

నేర నియంత్రణకు అందరూ సహకరించాలి

- నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో శాంతిభద్రతలతో పాటు నేర నియంత్రణకు అందరి సహకరించాలని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ కోరారు. సోమవారం బోయిన్‌పల్లి మార్కెట్ శిక్షణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డీసీపీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మెన్ దేవేందర్ మార్కెట్ సెక్రెటరీ వెంకన్నతో పాటు మార్కెట్ వ్యాపారస్తులు హమాలీలు పాల్గొన్నారు. ఇటీవల గంజాయి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని పోలీసు అధికారులు నిర్వహించారు. సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. మార్కెట్ పరిసర ప్రాంతాలలో గంజాయి సేవించడం, అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నేరాల నియంత్రణకు మార్కెట్‌లోని వ్యాపారస్తులు హమా లీల నుంచి సహకారం ఉండాలని కోరారు. మార్కెట్‌లో ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తే నేరాలను నియంత్రించవచ్చని, వచ్చే తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్ యార్డు ఉంటుందని, సైబరాబాద్ కమిషనరేట్ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్య నగర్ ప్రాంతం ఉంటుందని రెండు పోలీస్ స్టేషన్ల మధ్య సమన్వయం ఉంటే నేరాలు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలలో 50 శాతం సీసీ కెమెరాలు మాత్రమే పనిచేస్తున్నాయని మిగిలిన సీసీ కెమెరాలను కూడా అమరిస్తే నిఘా పర్యవేక్షణ ఉంటుందని డీసీపీ అన్నారు. ఇంకా భద్రత విషయంపై చైర్మెన్ ఆనంద్ బాబు కార్యదర్శి వెంకన్న తదితరులు కూడా సూచనలు సలహాలు ఇచ్చారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, వేణుగోపాల్, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు అడిషనల్ సీసీపీలు గంగాధర్ ప్రదీప్‌లు పాల్గొని నగరం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించారు. పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 68 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ 26, ట్యాక్స్ సెక్షన్ 16, ఇంజినీరింగ్ విభాగం, హెల్త్ విభాగాలకు 4 చొప్పున, శానిటేషన్ విభాగానికి 3, యూబీడీ, ఎలక్ట్రికల్, లేక్స్, ఐటీ విభాగాలకు 2 చొప్పున ఫిర్యాదులు అందాయి. అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్, ట్రాన్స్ పోర్ట్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్‌లలో మొత్తం 108 అర్జీలు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో యూబీడీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, వాటర్ వర్క్స్ జీఎం సాయి రమణ, డిప్యూటీ సీఈ పనస రెడ్డి హౌసింగ్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, ఈ ఈ రాజేశ్వర్ రావు, పీవీ రమణ రావు, ఎస్ఎన్‌డీపీ ఈ ఈ వెంకటేశ్వరరావు, ఓఎస్‌డీ అనురాధ, ల్యాండ్ అక్విజిషన్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైన్ నుంచి దూకిన యువతికి ఆస్పత్రిలో చికిత్స

- పరామర్శించిన మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-బేగంపేట్

వేధింపులకు భయపడి కదులుతున్న ట్రైన్ నుంచి దూకి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువతిని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, రైల్వే ఎస్పీ చందనా దీప్తి, శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి పరామర్శించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిఘా వైఫల్యమే ఇలాంటి వాటికి కారణమన్నారు. రాష్ట్రంలో మహిళలకి రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళా కోచ్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రత్యేక రక్షణ కల్పించాలన్నారు. అనువల్ రిపోర్ట్ సమయంలో క్రైమ్ రేట్ పెరిగిందని పోలీసులే చెప్పడం బాధాకరమని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలన్నారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళల పట్ల చిన్న చూపు ఉందన్నారు. మహిళల కోసం ఎన్ని చట్టాలు తెచ్చిన ఫలితం లేదని, దేశంలోనే అతిపెద్ద కామండ్ కంట్రోల్ ఉన్న మన రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం అన్నారు.

నిందితున్ని త్వరలోనే పట్టుకుంటాం: రైల్వే ఎస్పీ చందనా దీప్తి



సికింద్రాబాద్ నుంచి మెడ్చల్ వైపు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో మహిళా బోగిలో యువతి ఒక్కతే ప్రయాణం చేస్తుంది. ఆ సమయంలో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో ఒక యువకుడు ఆ యువతిని సెక్సువల్ అరాస్మెంట్‌కు పాల్పడ్డాడని చెప్పారు. తనని రేప్ చేస్తాడనే భయంతో యువతి కదులపుతున్న రైలు నుంచి దూకేసింది. ఆ యువకుడు ఎక్కడ రైలు ఎక్కాడో స్పష్టంగా బాధితురాలు చెప్పలేకపోతుందన్నారు. సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నాం. ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు ప్రత్యేక టీం ఏర్పాటు చేశామని చెప్పారు. నిందితున్ని త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. యువతి ప్రస్తుతం మాట్లాడలేని పరిస్థితిలో ఉందని, అతి కష్టం మీద ఆమెను మాట్లాడించి వివరాలు సేకరించడం జరిగిందన్నారు.

యువతి ఆరోగ్యం నిలకడగానే ఉంది: గాంధీ హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్

యువతి పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఆస్పత్రికి తీసుకచ్చిన సమయంలో యువతి స్పృహలో ఉన్నప్పటికీ కొంచెం మతిస్థిమితం కోల్పోయినట్టు కనిపించిందన్నారు. వెంటనే అత్యవసర విభాగంలో చేర్చుకొని అవసరమైన చికిత్సలు అందించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, చిన్న శస్త్ర చికిత్సలు చేస్తున్నామన్నారు. మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించామన్నారు.

హబ్సిగూడలో డీసీఎం వ్యాన్ బీభత్సం



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ కూడలిలో సోమవారం ఉదయం డీసీఎం వ్యాన్ బీభత్సం సృష్టించింది. ఓయూ ఎస్సై భార్గవి చెప్పిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ నుంచి ఉప్పల్ వైపుగా వెళుతున్న డీసీఎం వ్యాన్ ఒక్కసారిగా హబ్సిగూడ కూడలో డివైడర్ ఢీకొట్టి అదే వేగంతో నాచారం వైపు వెళుతున్న హెూండా షైన్, యాక్టివ, స్పెండర్ వాహనాలు ఢీకొట్టింది. ఆ మూడు వాహనాలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలతో ఆస్పత్రులలో చిక్సిత పొందుతున్నారు. వ్యాన్ డ్రైవర్ గణేష్ కూడా స్వల్పంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై భార్గవి పేర్కొన్నారు.

దర్గా వద్ద పారిశుధ్య పనులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి పెన్షన్ లైన్‌లోని ఈద్గా ముస్లీం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించుకునేందుకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సోమవారం పారిశుధ్య పనులు చేయించారు. మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయిస్తున్నట్టు తెలిపారు. ముస్లీం సోదరులు ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిక్, మౌల, దాఫెదార్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌ను వాయిదా వేయాలి



- దక్షిణాది జేఏసీ చైర్మెన్ ప్రొ. గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

దక్షిణాది రాజకీయ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్న డీలిమిటేషన్‌ను గత ప్రభుత్వాలు 25 ఏండ్లు వాయిదా వేయాలని, దేశానికి రెండవ రాజధానిగా హైదరాబాద్‌ను వెంటనే ప్రకటించాలని దక్షిణాది జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ డా. గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఓయూ న్యాయ కళాశాలలో ఆవరణలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన వ3ాట్లాడుతూ.. 1955 లోనే డా. అంబేద్కర్ హైదరాబాద్ అన్ని రకాలుగా ఢిల్లీ కంటే మెరుగైన నగరమే అని, శత్రు దేశాలకు దూరంలో ఉందని రక్షణ, వాతారవరణం పరంగా మెరుగైన ప్రపంచ నగరం హైదరాబాద్ అన్నారని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు దమ్ముంటే ఉత్తరాది పీఎం హోంమినిస్టర్లను ఒప్పించి హైదరాబాద్‌ను దేశానికి రెండవ రాజధాని చేయాలని డిమాండ్ చేశారు. ఓయూలో ఇటివలే జారీ చేసిన నియంత సర్క్యులర్‌ను వాపస్ తీసుకొని రాజ్యాంగం విద్యార్థులకు కల్పించిన వాక్ స్వతంత్రాన్ని కాపాడలని ప్రొ.గాలి వినోద్ కుమార్, వేల్పుల సంజయ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

'కంటోన్మెంట్' సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్‌లోని డిఫెన్స్ సివిల్ ఏవియేషన్ లాండ్స్‌లో నివసిస్తున్న దాదాపు 11 వేల కుటుంబాలకి కనీస సౌకర్యాలు కూడా లేవని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం అసెంబ్లీలో ప్రజల సమస్యలను లేవనెత్తారు. అక్కడ నివాసిస్తున్న కుటుంబాలు కనీస వసతులకు కూడా నోచుకోక ఎన్నో దశాబ్దాలుగా సమస్యలతో అలాగే జీవనం సాగిస్తున్నారు. తమ సమస్యలు తీర్చాల్సిందిగా వారు ఎంతో మందికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇన్నేండ్లు వాళ్ల గోడు విన్నవారు ఎవరూ లేరని తెలిపారు. కాని తాను వారి సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చిన్నట్టు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు అసెంబ్లీ సాక్షిగా కుటుంబాల ఆవేదనను ప్రభుత్వం ముందు ఉంచానన్నారు. డిఫెన్స్ లాండ్స్‌లో ఉన్న సాయిబాబా హట్స్, చిన్న కమేలా, నందమూరి నగర్, మర్డ్ ఫోర్డ్ హట్స్, 108 బజార్, సెంట్రల్ బాటరీ, రెడ్డి కంపౌండ్, సివిల్ ఏవియేషన్ లాండ్‌లో ఉన్న అన్నానగర్, రసూల్‌పుర, ఇందిరమ్మ నగర్, శ్రీలంక బస్తీలలో కనీస మౌలిక వసతులు కూడా లేవని ముఖ్యంగా కొన్ని బస్తీలలో మహిళలు కాలకృత్యాలకు కూడా తమ ఆత్మగౌరవాన్ని చంపుకొని బయటికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ దృష్టి సారించి వారి సమస్యలకు ఒక పరిష్కారం చూపాలని కోరారు. ఈ భూములను కేంద్ర ప్రభుత్వంతో బదాలాయించుకొని ఆ పేదల సొంత ఇంటి కలను నేరవేర్చాలని కోరారు. ఒక వేళ భూముల బదలాయింపు ప్రక్రియకు సమయం పడితే అప్పడి వరకూ రక్షణ శాఖతో మాట్లాడి అక్కడి ప్రజలకు కనీస సౌకర్యాలు మంచినీటి వసతి, డ్రయినేజీ, టాయిలెట్ వసతి లాంటివి కల్పించాలని వారు ఆత్మగౌరవంతో బతికేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఆన్‌లైన్ నేరాలపై హాస్టల్‌లో అవగాహన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 300 వరకు లేడీస్ హాస్టల్స్ ఉన్నాయి. ప్రయివేట్ లేడీస్ హాస్టళ్లలో దొంగతనాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు జరగకుండా, ఫేక్ కాల్స్ విషయంలో, హాస్టల్స్‌లో భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హాస్టల్స్‌లో ఉంటున్న మహిళలకు, విద్యార్థినులకు, ఎస్సార్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనగర్ రెడ్డి, ఎస్సై రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హాస్టల్ యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని హెచ్చరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయని హాస్టల్ యజమానులపై చర్యలు తీసుకుంటామని, ఏదైనా నేరం జరిగితే హాస్టల్ యజమానులే బాధ్యులు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ యజమానులు, మహిళలు, విద్యార్థినులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహానగర అభివృద్ధికి 'ఫ్యూచర్ సిటీ' ఏర్పాటు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలుకన్న అభివృద్ధి చెందిన మహానగరంగా ఏర్పాడాలంటే 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం త్వరిత గతిన చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ ఆకాంక్షించారు. నగరాన్ని నాలువైపులా అభివృద్ధి చేయాలన్నదే సీఎం ఆశయమన్నారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రస్తుత పరిస్థితిలో ఫ్యూచర్ సిటీ నగరానికి ఎంత అవసరమో వివరించారు. శ్రీశైలం-నాగార్జున సాగర్ హైవేల మధ్య 30000 ఎకరాలను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పట్టణీకరణ, పారిశ్రామికీకరణతో పాటు కార్బన్ రహిత నగరంగా ఫ్యూచర్ సిటీ రూపు దిద్దుకుంటుందన్నారు. ప్రస్తుతానికి 7 మండలాలు, 56 గ్రామాలు ఇందులో భాగంగా ఉంటాయి. ఫార్మా సిటీ కన్నా ఫ్యూచర్ సిటీగా ముచ్చెర్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం నిర్ణయించడం ఆప్రాంత సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తుందని నీలిమ కొనియాడారు.

అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి

- బహుజన విద్యార్థి సంఘాలు, డీజాక్, విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

ప్రజా ప్రభుత్వం అన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త నియంతృత్వ ప్రభుత్వంగా మారిందని బహుజన విద్యార్థి సంఘాలు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్‌కు పట్టిన గతే కాగ్రెస్ ప్రభుత్వంకు పడుతుందని అన్నారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద ఓయూ వీసీ ఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని బహుజన విద్యార్థి సంఘాలు, డీజాక్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొ. గాలి వినోద్ కుమార్ బహుజన జేఏసీ చైర్మెన్ వేల్పుల సంజయ్ మాట్లాడుతూ.. ఓయూ అంటేనే చదువులు, అనేక సామాజిక, ప్రజాస్వమిక ఉద్యమాలకు నిలయం. రాష్ట్రంలో, దేశంలో ఎక్కడా ఎవ్వరికీ ఎటువంటి అన్యాయం జరిగిన ప్రశ్నిస్తుంది. జరిగిన అన్యాయాన్ని నిగ్గదీసి అడుగుతుంది. పాలకుల తప్పిదాలలను కడుగుతుంది. ఇది ఓర్చుకోలేకనే ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయూలో వీసీ ఒక అప్రజాస్వమిక సర్క్యులర్‌ను తెస్తే దానిని ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ఖండించలేదు. అంటే ఓయూలో ఎటువంటి నిరసనలు, ఉద్యమాలు జరగవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకుంటుందా.. అయితే వీసీ తీసిన ఈ సర్క్యులర్ వెనక ముమ్మాటికీ కాగ్రెస్ ప్రభుత్వం హస్తం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంకు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరిస్తున్నాం. కాగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజా ప్రభుత్వం అని మీరు అనుకుంటే వెంటనే ప్రస్తుత వీసీతో మాట్లాడి ఈ అప్రజాస్వమిక సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకునేలా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



బోరబండలోని సైట్ వన్ ఎస్ ర్ పురం కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఇంటివద్ద రంజాన్ మాసం సందర్భంగా 23వ రోజు ముస్లిం సోదరులకు సేహరి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యూట్యూబర్ 'కిరాక్ కాలా' అలియాస్ ప్రియా రెడ్డి పాల్గొన్నారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఐక్య కూటమిగా ఏర్పడి ఉద్యమించాలి



- రౌండ్ టెబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఐక్య కూటమిగా ఏర్పడి ఉద్యమించాలని రౌండ్ టెబుల్ సమావేశంలో వక్తలు సూచించారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ రాజ్యాధికార సమితి చైర్మెన్ దాసు సురేశ్ అధ్యక్షతన అఖిలపక్ష బీసీ నాయకుల రౌండ్టుబల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎంపీ ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మెన్ టి.చిరంజీవులు, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధన్ మహారాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. 75 ఏండ్లుగా బీసీలు రాజకీయంగా అణచివేయబడుతున్నారని తెలిపారు. బీసీల మధ్య వైషమ్యాలు, సమస్యలు ఎదుటివాళ్లు అస్త్రాలుగా మలుచుకొంటున్నారని పేర్కొన్నారు. బీసీల్లో సొంత కులం వాళ్లే ఎదుగుదలను ఓర్వేలేకపోయిన ఘటనలు చూస్తున్నామన్నారు. బీసీలు భేషజాలు వదిలి ఒక శక్తిగా రూపాంతరం చెంది, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమించాలని సూచించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ ఉద్యమం బలంగా మారిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థిని సీఎం పదవి ఇచ్చేందుకు ముందు కొస్తున్నాయని తెలిపారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు సాధనే ధ్యేయంగా ముందుకెళ్తామన్నారు. చిరంజీవులు మాట్లాడుతూ.. బీసీ ఉద్యమానికి అస్తిత్వబలం, సైద్ధాంతిక పునాది అవసరమన్నారు. విద్య ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధనే బీసీల అంతిమ లక్ష్యమన్నారు. సమావే శంలో మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, బీసీ సంఘం నేతలు విఠల్, గుజ్జ కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

చదువుతో పాటు నిద్ర, ఆహారాన్ని నిర్లక్ష్యం చెయ్యొద్దు



నవతెలంగాణ - జవహార్ నగర్

చదువుతో పాటు నిద్ర, ఆహారాన్ని నిర్లక్ష్యం చెయ్యొద్దని, ప్రతి రోజుకు 6 గంటలు చదవడం అలవాటు చేసుకోవాలని జవహర్ నగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఇద్రిస్ అలీ క్రాంతి కీన్ స్కూల్ విద్యార్థులకు సూచించారు. సోమవారం దమ్మాయిగూడలోని క్రాంతి కీన్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో తొందర పడకుండా, ప్రతి సబ్జెక్ట్‌ను స్పష్టంగా, నిబద్ధతతో చదివితే ధైర్యంగా పరీక్షలు రాయవచ్చన్నారు. చిన్న, చిన్న విరామాలతో చదవడం మెమొరీకి మంచిదని, ప్రశాంతతతో సమాధానాలు రాయాలన్నారు. ప్రతి సబ్జెక్ట్‌కు సమాన ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పరీక్ష రాయబోయే విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి, లావణ్య, ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయులు జాకొబ్, ఉమ, వందన, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీగా ఎల్లంపేట

అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోమవారం అసెంబ్లీలో ప్రకటించారు. కాగా ఇటీవల మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట, మూడుచింతలపల్లి, అలియబాద్ గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. మండల పరిధిలోని డబీల్ పూర్, రావల్ కోల్, రాజబొల్లారం, రాజబొల్లారం తండా, నూతన్ కల్, బండమదారం, మైసిరెడ్డిపల్లి, కొనాయిపల్లి, సైదోనీగడ్డ తండా, సోమారం గ్రామాలను కలుపుతూ ఎల్లంపేట మున్సిపాలిటీగా ఏర్పడనుంది. ఈ గ్రామాల్లో రావల్ కోల్ గ్రామ కేంద్రంగా సైతం నూతన మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ లు ఉన్నాయి.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - చర్లపల్లి

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమ వుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్‌లోని అశోక్ నగర్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. ఇంట్లో పురుషుడు చదువు కుంటే ఆ ఇళ్లు మాత్రమే అభివృద్ధి చెందుతుందని, అదే ఒక మహిళ చదివితే కుటుంబంతోపాటు సమాజాభివృద్ధికి దోహదపడు తుందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్స హించినప్పుడే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : కార్పొరేటర్ పన్నాల

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. మహిళలు సమాజానికి మూలస్తంభాలు అని పేర్కొన్నారు. వారికి కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఉందన్నారు. వారి కృషి, త్యాగం, ప్రతి మహిళకు గౌరవం ఇవ్వాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి కృషి



- కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

నవతెలంగాణ-అల్వాల్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనతి కాలంలోనే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరాను త్రీఫేజ్‌గా మార్చి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రహదారి వెడల్పు పనులకు రూ.9.82లక్షలు, సర్కిల్ పరిధిలో రూ.119 లక్షల 32 వేల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. డివిజన్ల వారీగా సీసీ రోడ్లు, అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.600 లక్షల వ్యయంతో పనులకు అనుమతులు పొందారని చెప్పారు. మచ్చ బొల్లారం ఆర్ యూబీ, తుర్కపల్లి బొల్లారం ప్రాంతాల్లోని అపరిష్కృత పనులను పరిష్కరించారని తెలిపారు. సుభాష్ నగర్ కల్వర్టు పనులను ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 135 డివిజన్ కార్పొరేటర్ సబితా అనీల్ కిషోర్, నాయకులు డోలి రమేష్, నరేందర్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, చరణ్ గిరి, శోభన్ బాబు, ప్రేమ్ కుమార్, మహమ్మద్ మోసిన్, ప్రశాంత్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


వాసుచారికి కార్పొరేటర్ ప్రభుదాస్ సన్మానం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వాసు చారిని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు ముదిరాజ్, భీష్మచారి, రవి, బాలనరసింహ, శంకర్ గౌడ్, మహేందర్ యాదవ్, నవీన్, శ్రీనివాస్, శీను, బాలచారి తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చర్లపల్లి

దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారంలో ఏప్రిల్ 5న డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించబోతు న్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజ కవర్గం మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్‌ను డీఎస్ఎస్ జేఏసీ నాయకులు కొరపక అంజి మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ నాయకులు నల్లా రాధకృష్ణ, రాగిరి మోహన్ రెడ్డి, కొరపక అంజి, మల్కజయప్రకాష్, కొమ్మగాళ్ళ వెంకటేశ్వర్లు, ఏళ్ల సంతోష్, బొడ్డుశివ, బైరాపక సురేష్, అశోక్ కుమార్, ఉదయ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికను మోడ్రన్‌గా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డలో ఉన్న శ్మశాన వాటికను మోడ్రన్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్, బీరప్ప గడ్డ గౌడ సంఘం కులస్తులందరూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని వారి నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌ను వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. చిల్కానగర్



డివిజన్‌లోని అన్ని శ్మశాన వాటికలు మోడ్రన్ గ్రేవ్ యార్డ్‌గా తీర్చిదిద్దారని అభినందించారు. బీరప్ప గడ్డ శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరారు. అందులో కనీస వసతులు లేవని, ఎవరైనా చనిపోతే దింపుడు గాలెం లేదని, భూమిపైన పెట్టుకొని కార్యక్రమం చేపడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్నానాల గదులు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. బర్నింగ్ యూనిట్ లాంటి కనీస సౌకర్యాలు సరిగ్గా లేవని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ వీలైనంత త్వరలో బీరప్ప గడ్డలోని శ్మశాన వాటికను మోడ్రన్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్, బీరప్ప గడ్డ గౌడ సంఘం కులస్తులు ఉన్నారు.

ఆశా వర్కర్ల అక్రమ అరెస్టును ఖండించండి



- సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఆశా వర్కర్ల అక్రమ అరెస్టును ఖండించాలని సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ అన్నారు. మల్కాజిగిరి మండలంలోని ఆశా వర్కర్స్ తమ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన చేపడతామని గతంలోనే ప్రభుత్వానికి, అధికారులకు తెలిపినా సోమవారం మధ్య రాత్రి నుండే ఆశా వర్కర్ల ఇండ్లలోకి వెళ్లి అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధిం చడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. సోమవారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఆశా వర్కర్స్‌కు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..ఆశా వర్కర్స్ సేవలను గత ప్రభుత్వాలు అనేక రకాలుగా ఉపయోగించుకుంటూ వారి సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. వారి సమస్యల ను విన్నవించుకోవడానికి నిరసన చేపడదామంటే అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా వారి హక్కులను కాలరాస్తున్నాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా వర్కర్స్ డిమాండ్‌లను పరిష్కారించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కమిటీ సభ్యులు కొండల్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బొంతు శ్రీదేవి పరామర్శ



నవతెలంగాణ - చర్లపల్లి

చర్లపల్లి డివిజన్ ఆదర్శ నగర్ కాలనీకి చెందిన యువ నాయకుడు వేణుగంటి విజయ్ కుమార్ తండ్రి వెనుగంటి వెంకటేష్ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులను స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సోమవారం పరామర్శించారు. వారి వెంట రవీందర్ రావు, కల్యాణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్
- కాలనీవాసుల నిధులతో యూజీడీ పనులు ప్రారంభం

నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదో డివిజన్ కారింగుల నర్సింగరావు (కేఎస్ఆర్) కాలనీలో కాలనీ ప్రజల సొంత నిధులు రూ.10 లక్షలతో పాటు రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో కాలనీలో 260 మీటర్ల యూజీడీ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల సొంత నిధులతో యూజీడీ డ్రయినేజీ పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కాలనీల అభివృద్ధికి ప్రభుత్వ నిధులే కాకుండా ప్రజలు సొంత నిధులను సేకరించి అభివృద్ధిలో భాగస్వామ్యం



కావడం సంతోషకరమన్నారు. ప్రతీ డివిజన్ ప్రజలు ఇలాగే ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మాధవ్, సింగన బాలరాజు, కెఎస్ఆర్ కాలనీవాసులు నంగునూరు అశోక్ గుప్తా, కారింగుల రాజు, పందిరి శ్రీనివాసులు, కూటి కంటి వెంకటేష్ గౌడ్, కందుల శంకర్, రాజు గౌడ్, మోహన్, ఉచ్చంతల రాములు, దుంపల రాములు, భాషెట్టి వీరేష్, సంద్రి గోపాల్, చంద్రమౌళి, రమేష్ చారి, అబ్దుల్లా, యాకమ్మ మహేశ్వరి, పందిరి పద్మ, కే. పద్మ, మంజుల, యాదలక్ష్మి, మంజుల, అండాలు, లక్ష్మి, స్వరూప, లక్ష్మీ మోహన్, ఖైరున్నిస, తదితర కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవు

- కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలో రూ.62 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణం పనులను జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షించాలన్నా రు. కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ



జగన్, బాణాల నారాయణరెడ్డి, అల్లిబిల్లి మహేందర్, శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, సభ్యులు, మనోహర్‌రావు, అంజయ్య, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, గొరిగే మల్లేష్,గొరిగే మహేష్, రణధీర్, శ్రీహరి రెడ్డి, రాములు, సత్యనారాయణ, దేవేందర్ రెడ్డి, ప్రసాద్, కాజా , నాగరాజ్, రామ్ రెడ్డి, తదితరులున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి బలహీన వర్గాల ఆత్మబంధువు



- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం
- తూంకుంట నుంచి దొంగల మైసమ్మ వరకు విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎం రేవంత్ రెడ్డి బలహీన వర్గాల ఆత్మబంధువు అని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా సోమవారం ఉమ్మడి శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి దొంగల మైసమ్మ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వజ్రేష్‌యాదవ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్, మూడు చింతలపల్లి మండల అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, శామీర్‌పేట్ మండల అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, రామాలయ కమిటీ చైర్మెన్ పేండం లక్ష్మీనారాయణ, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎద్దు నగేష్ యాదవ్,దోసకాయల వెంకటేశ్, బాలనర్సింహ, కృష్ణారెడ్డి, కిషోర్ యాదవ్, సీనియర్ నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గడ్డం రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్,మేడ్చల్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సోషల్ వెల్ఫేర్ డిగ్రీ అథ్లెటిక్స్ అకాడమీ బాలిక ప్రతిభ



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం అంకుశాపూర్ సమీపంలోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ అథ్లెటిక్స్ అకాడమీకి చెందిన యువ అథ్లెట్ సత్వికాంజలి రాష్ట్ర అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటి రెండు పతకాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్నేహలత తెలిపారు. హైదరాబాద్‌లోని గౌడియం ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా జరిగిన ఈ పోటీల్లో 100 మీటర్ల పరుగు విభాగంలో కాంస్య పతకం, 400 మీటర్ల విభాగంలో రజత పతకం గెలుచుకున్నట్టు తెలిపారు. దీంతో పాటు రూ. 2,500 నగదు పురస్కారం అందుకున్నట్టు చెప్పారు. సోమవారం అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్నేహలత ఆమెను అభినందిస్తూ మెడల్స్ వేసి సర్టిఫికెట్‌లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. సత్వికాంజలి భవిష్యత్తులో ఇంకా మెరుగైన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిరూప, అథ్లెటిక్స్ కోచ్ భిక్షపతి యాదవ్, అకాడమీ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పూడూరులో మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో సోమవారం కేతమ్మ-మల్లన్న స్వామిల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మ్మెల్యే చామకూర మల్లారెడ్డి-కల్పన దంపతులు హాజరై పూజాలో పాల్గొన్నారు. అంతకుముందు రూ.16లక్షలతో చేపట్టిన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అగ్నిగుండాలు, పోతురాజుల ఊరేగింపు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులకు సోమేశ్వర్ టెంట్ హౌస్ యజమాని సోమేష్ అన్నదానం నిర్వహించారు. సాయంత్రం మహిళలు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్, మాజీ సర్పంచ్ బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మాజీ సర్పంచ్, జగన్ రెడ్డి,గ్రామ పెద్దగొల్ల నరసింహ యాదవ్,యాదవ సంఘం సభ్యులు శ్రీశైలం యాదవ్,గోపాల్ యాదవ్,కృష్ణ యాదవ్,మల్లేష్ యాదవ్, శశికుమార్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

హైడ్రోజన్ ఇన్ క్యాన్సర్ ట్రీట్మెంట్‌పై అవగాహన

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైడ్రోనెక్స్ట్-2025 బై ది మోడరన్ లివింగ్-అయాన్ ఎక్స్ఛేంజ్ వారు "హైడ్రోజన్ ఇన్ క్యాన్సర్ ట్రీట్మెంట్" మీద సదస్సు నిర్వహించారు. హైడ్రోనెక్స్ట్-2025, అయాన్ ఎక్స్ఛేంజ్ తాజా వెంచర్ అయినది మోడరన్ లివింగ్ వారు ఆరోగ్యం, స్థిరత్వం స్థిరమైన భవిష్యత్‌లో నీటి పాత్రను వివరిస్తూ పరిశ్రమ నాయకులు, శాస్త్రవేత్తలు, నిపుణులు సోమాజిగూడలోని ది పార్క్‌లో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ది మోడరన్ లివింగ్ బిజినెస్ హెడ్ రవికాంత్ నిమ్ నాయకత్వం వహించారు "అయాన్ ఎక్స్ఛేంజ్ ఇండియా మొత్తం నీటి నిర్వహణలో 60 ఏండ్ల పాత సంస్థ. హైడ్రోజన్ వాటర్ ఫర్ వెల్‌నెస్ - ది నెక్స్ట్ రివల్యూషన్," నీటి-సానుకూల



భవిష్యత్ కోసం టీఎంఎల్ లక్ష్యంను హైలైట్ చేస్తూ కీలకోపన్యాసం చేశారు. "నీరు అనేది పరివర్తన. హైడ్రోనెక్స్ట్-2025 ఆరోగ్యం, దీర్ఘాయువు గురించి," టీఎంఎల్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. డాక్టర్ ఎస్.శ్రీధర్ (ఐఐసిటీ) సుస్థిరతలో పొరల గురించి చర్చించారు. డాక్టర్ బి.దినేష్ కుమార్ (ఐసీఎంఆర్-ఎన్ఐఎన్, ఎఫ్ఎస్ఎస్ఏఐ) నీటి పొదుపుని నొక్కి చెప్పారు. డాక్టర్ మనోజ్ కురియకోస్ నీటి హీలింగ్ ఎనర్జీని హైలైట్ చేశారు. శ్రీనివాసులు (సర్టిఫైడ్ హైడ్రోజన్ అడ్వైజర్) హైడ్రోజన్ నీటి ప్రయోజనాలను తెలిపారు. డాక్టర్ భరత్ పటోడియా (ఆంకాలజిస్ట్) క్యాన్సర్ చికిత్సలో హైడ్రోజన్ పై అంతర్దృష్టులను పంచుకున్నారు. సుధాకర్ రావు నీటి అవగాహనపై ఉద్ఘాటించారు. హవాయి స్లైడ్ గిటారిస్ట్ జయవంత్ నాయుడు సంగీతం. వెల్నెస్ ని కనెక్ట్ చేశారు. ఆ తర్వాత వాటర్ ఫర్ ది వాయిస్‌లెస్ జంతువుల కోసం వాటర్ బౌల్‌లను ప్రమోట్ చేశారు.

భద్రాద్రి సీతారామ కల్యాణ తలంబ్రాల వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-ఘట్కేసర్



భద్రాచలం సీత రామ స్వామి కల్యాణ తలంబ్రాలు ఆర్ జీఎ స్ఆర్టీసీ లాజి స్టిక్స్ చెంగిచర్ల డిపో ఆధ్వర్యంలో భక్తులు రూ.151 చెల్లిస్తే ఇంటి వద్దకే డెలివరీ చేయబడునని డిపో మేనేజర్ కవిత తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి శ్రీ సీతారామ కల్యాణ తలంబ్రాల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇతర వివరాల కొరకు 9154298831 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ కుమార్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సభాపతిని సత్కరించిన మైనార్టీ నాయకులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కో ఆర్డినేటర్ అండ్ తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటి మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎండీ.నయీమ్, కూకట్‌పల్లి నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ.మోసిన్ తదితరులు ఉన్నారు.

జిల్లా సన్నాహక సమావేశం..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బాలానగర్ సామ్రాట్ హెూటల్‌లో మేడ్చల్ మల్కాగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ జిల్లా సన్నాహక సమావేశ కార్యక్రమం నిర్వహించారు. పీసీసీ కోఆర్డినేటర్ ఇన్‌చార్జిలు చౌహన్ శివ, కృష్ణ పని ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిలుగా కోలన్ హనుమంత్ రెడ్డి, బండి రమేష్, వజ్రష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సత్యం శ్రీరంగం, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ అధ్యక్షులు, మహిళ నాయకురాళ్లు, తదితర నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

'ప్రజావాణి' కి ఫిర్యాదుల వెల్లువ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ జంట సర్కిల్‌లో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జంట సర్కిల్‌ల ఉప కమిషనర్లు ఆర్జీలు స్వీకరించారు. మొత్తం 23 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 11 ఫిర్యాదులో అందాయి. వాటిలో ఇంజనీరింగ్ 5, టౌన్ ప్లానింగ్ విభాగానికి 4, ఎలక్ట్రికల్ 1, శానిటైజేషన్ విభాగానికి 1 చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. అలాగే గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజావాణిలో 12 ఫిర్యాదులు వచ్చాయి. ఇంజనీరింగ్ 3, టౌన్ ప్లానింగ్ 7, శానిటైజేషన్ 2 వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆర్జీలు పంపిస్తున్నట్టు వారు తెలిపారు.

డీసిల్టింగ్ పనుల పర్యవేక్షణ..



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధి దిల్ కుష్ నగర్ లో నగర్ ఓపెన్ నాలాలో డీసిల్టింగ్ పనులను బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ ఆశ, అసిస్టెంట్ ఏఈ డోర కవిత, బీఆర్ఎస్ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, స్థానిక అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాదర్, హుస్సేన్ మాజీ అధ్యక్షులు షేక్ కరీముల్లా, బీఆర్ఎస్ పార్టీ దిల్ కుష్ నగర్ సాగర్ అధ్యక్షులు సయ్యద్ సలీం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు విరాళం అందజేత..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

విగ్రహాల ఏర్పాటుకు కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రెండు లక్షల రూపాయల చెక్కులు, మాధవరం రామచంద్ర రావు ఒక్క లక్ష రూపాయలు విరాళముల చెక్కులను, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందించారు. నాలుగున్నర దశాబ్దాల అతి పురాతనమైన ఆలయం, కూకట్‌పల్లి సీతారామ చంద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో 27 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేయనున్నారు. ఆంజనేయ స్వామి, గరుత్మంతుడు స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టాపించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, తూము శ్రావణ్ కుమార్, ఆలయ మాజీ చైర్మెన్ తులసి రావు తదితరులు ఉన్నారు.

శిల్పా బృందావనంలో ఆలయ వార్షికోత్సవం..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, శంషిగుడా శిల్ప బృందావనంలోని, శ్రీ కోదండరామస్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించారు. సీతరాముల కల్యాణం వేడుకలకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి, ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రత్యేక యాగాలు, యజ్ఞాలు, స్వామి వారి కల్యాణం, బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం కన్నుల పండుగగా ఉన్నారు. స్వామి వారి కల్యాణం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శిల్పాబృందావనం కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్... నవతెలంగాణ - కూకట్‌పల్లి

దరఖాస్తుదారులతో గౌరవంగా వ్యవహరించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ప్రజావాణికి 99 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైనా అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహరించి దరఖాస్తులను స్వీకరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 99 ఫిర్యాదులు అందినట్టు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలోనే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వివిధ శాఖల్లో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా తెమడ పరీక్షలు

- ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచిత టీబీ మందులు పంపిణీ
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జిల్లాలో ఆరు టీబీ యూనిట్ సెంటర్లు, 26 డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపీ సెంటర్లు, ఆరు ట్రూ నాట్ సెంటర్లు, ఒక సీబీ నాటెన్స్ సెంటర్లలో ఉచితంగా తెమడ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరీ తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచిత టీబీ మందులను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని రాందేవ్ రావ్ హాస్పిటల్‌లో సోమవారం ప్రపంచ క్షయ నివారణా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ముఖ్య అతిథిగా హాజరు కాగా.. డీఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడారు. క్షయ వ్యాధి సోకిన వారికి రూ.వెయ్యి పోషకాహార నిమిత్తం ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో కొత్తగా 4 ట్రూ నాట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. నర్సింగ్ స్టూడెంట్స్ క్షయ నివారణా సిబ్బంది, ఆశాలతో ర్యాలీలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రాథమిక దశలోనే అనుమానితులను గుర్తించి దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో తెమడ పరీక్షలు చేయించి త్వరితగతిన మందులు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణా అధికారి డాక్టర్ శ్రీదేవి నర్సింగ్ స్టూడెంట్స్, ఆశాలు, క్షయ నివారణా సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలనకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేయించారు. మెరుగైన సేవలందిస్తూ ఈ ప్రోగ్రాంని నడిపిస్తున్న సిబ్బందికి పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మల్కాజిగిరి ఉప వైద్యాధి కారి డాక్టర్ శోభారాణి, జిల్లా ఎన్టీపీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై.శ్రీదేవి, ఐఐఓ డాక్టర్ కౌశిక్, స్థానిక కార్పొరేటర్ పి.శిరీష, బాలానగర్ వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, డాక్టర్ మమత, డాక్టర్ మౌనిక, రాందేవ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, కుముదినీ దేవి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి చెక్కు అందజేత..



నవతెలంగాణ-కూకట్‌పల్లి/ కేపీహెచ్‌బీ

బాధిత కుటుంబానికి ఎల్ఓసి చెక్కును కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండిరమేష్ అందజేశారు. కూకట్‌పల్లి డివిజన్‌లో నివాసం ఉంటున్న కోడిరెక్కల రామారావు కిడ్నీ సమస్యతో నిమ్స్ హాస్పిటల్‌లో చేరడం జరిగింది. ఆయన భార్య రత్నకుమారి కూకట్‌పల్లిలోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయాన్ని సంప్రదించగా, వారికి బండి రమేష్ ద్వారా, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయడం జరిగింది. అందుకు రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసీ మంజూరు అయ్యింది. మంజూరు అయిన ఎల్ఓసీ లెటర్ నుబండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా, రామారావు భార్య రత్నకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, శివ చౌదరి, బొట్టు రాజు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోం..



- బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోంమని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఓ ప్రయివేటు కంపెనీలో రహీం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాలుగా పని చేశాడు. అనివార్య కారణాలవల్ల రహీం ఆ కంపెనీలో పని మానేశాడు. తన కు రావలసిన గ్రాట్యుటీ అమౌంట్ కంపెనీ యాజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగిన తనకు ఇవ్వకపోవడంతో రహీం విసుకు చెందాడు. తనకు తెలిసిన వారి ద్వారా రవిసింగ్ కలిసి, తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పు కున్నాడు. రవి సింగ్ వెంటనే స్పందించి కంపెనీ యజమాన్యంతో పలుమా ర్లు మాట్లాడి.. కార్మికుడికి రావలసిన గ్రాట్యుటీ రూ.50 వేలు కార్మికుడు రహీంకు ఇప్పించాడు. తనకు న్యాయం చేసిన రవి సింగ్‌కి, కార్మికుడు ప్రత్యే క ధన్యవాదాలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్,



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని పలు బస్తీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, మండల నాయకులు కే.కృష్ణ నాయక్, పి.ధర్మారావులు పాల్గొని ప్రసంగించారు. గత వారం రోజులుగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని హనుమాన్ నగర్, ప్రగతి నగర్, రామకృష్ణ నగర్, ఆల్విన్ కాలనీ, వాంబే కాలనీ, సాయి నగర్, ఇంద్రహిల్స్, హైదర్నగర్, రాఘవేంద్ర కాలనీ తదితర బస్తీల్లో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఆయా బస్తీల ప్రజలు స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. మంచినీటి సమస్య, రోడ్డు సమస్య, అండర్ గ్రౌండ్ సమస్య, బోర్వెల్ సమస్య, వీధిలైట్లు, రేషన్ కార్డులు, వృద్ధాప్య వికలాంగుల వితంతు, పెన్షన్లు, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరూ గ్యారంటీలు అమలు చేయాలన్నారు. అనంతరం ప్రజావాణిలో ఉప కమిషనర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. పరిశీలించిన కమిషనర్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, లక్ష్మీనారాయణ, చలపతిరావు, రాములు, నరసింహ, షాబుద్దీన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

- ఆశాలకు కనీస వేతనం నిర్ణయించాలి: సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్



నవతెలంగాణ-నిజాంపేట్

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశా కార్మికుల హక్కుల సాధన కొరకు ఉద్యమించే వారిని ఎక్కడికక్కడే నిర్బంధాలకు గురి చేయడం దారుణమని విమర్శించారు. గత కొంత కాలంగా ఆశ కార్మికుల హక్కు ల కొరకు నిరసనలు, వినతులు, ధర్నాలు, దీక్షలు చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడంతో సోమవారం ఛలో మెడికల్ డైరెక్టరేట్ ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని, ఆశ కార్యకర్తలను, సీఐటీయూ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు, గృహనిర్బంధాలు చేసిందని ఆయన ఆక్షేపించారు. శనివారం ఉదయం నుంచే అరెస్టులు, నిర్బంధాలకు గురిచేసి కార్యక్రమాన్ని అడ్డుకోవడం దారుణమన్నారు. బాచుపల్లి మండలంలోని సీఐటీయూ నాయకులను ఆశా కార్యకర్తలను, ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఆశ వర్కర్స్ మీనా, నాగమణిలను తెల్లవారుజామున 6 గంటలకు ఇండ్ల వద్ద అరెస్టు చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలుస్తుంది. ఆశా వర్కర్ల కనీస డిమాండ్లైన నెలకు రూ.26 వేతనం ప్రభుత్వం ఇచ్చేంత వరకు తమ పోరాటం ఆపేదే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా న్యాయమైన ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, పోరాటాల ద్వారా డిమాండ్లను నెరవేర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

కార్మికుల పి.ఎఫ్ సమస్యలు పరిష్కరించాలి..



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల పి.ఎఫ్ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ అన్నారు. కూకట్‌పల్లి పి.ఎఫ్ కార్యాలయం డిప్యూటీ కమిషనర్‌కు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సంబంధించిన పి.ఎఫ్ సమస్యలు చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. కార్మికుల ప్రమేయం లేకుండా వారి పీ.ఎఫ్ ఖాతాలో నిజమైన సొమ్ము, కొంతమంది అక్రమార్కులు సొమ్మును కాజేస్తున్నారని విమర్శించారు. చాలామంది కార్మికుల వేతనాల్లో పి.ఎఫ్ కట్ చేస్తూ కొన్ని సంవత్సరాలుగా అవి ప్రావిడెంట్ ఫండ్ లో జమ చేయడం లేదని తెలిపారు. మున్సిపల్ కార్మికుల వయసుతో నిమిత్తం లేకుండా పని చేయగలిగినంత కాలం పి.ఎఫ్ కట్ చేసి కార్మికుల భవిష్య నిధి నుంచి కార్మికులు లబ్ది పొందే విధంగా చేయా లని ఆయన కోరారు. ఇంత కాలం లేని సమస్య ఇప్పుడు కొత్తగా ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదన్నారు. పి.ఎఫ్ సమస్యలు పరిష్కారం కాకపోతే పి.ఎఫ్ అధి.కారులు, మున్సిపల్ అధికారులు, కార్మికుల ఆందోళన పోరాటాలకు బాధ్యులు కావాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఈ. పెంటయ్య కార్యదర్శి ఎన్. ఎల్లమ్మ,నాయకులు రాజు, వెంకటమ్మ మహిపాల్, నారాయణ, చెన్నయ్య వెంకన్న శ్రీను, మనీ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆస్పత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమ రాజుకు రూ.60,000, జి.లక్ష్మమ్మకు రూ.35,000 వేలు చెక్కులు సోమవారం అందజేశారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సత్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

- సత్యం ట్రస్ట్ చైర్మెన్ సత్యనారాయణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



సత్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడతామని ట్రస్ట్ చైర్మెన్ సత్య నారాయణ అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటీ హిల్స్, కేపీహెచ్‌బీ కాలనీలోని వృద్ధు లకు, ఉదయం పూట అల్పాహారం, మంచినీళ్ల ప్యాకెట్లు సోమవారం సత్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ సత్య నారాయణ మాట్లాడుతూ వృద్ధులందరికీ మనశ్శాంతిని, ఆరోగ్యాన్ని, సంపూర్ణ ఆనందాన్ని సదా ఇవ్వాలని, ఆ భగవంతుడిని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో హలో ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి పేద మధ్యతరగతి ప్రజలను తమ వంతుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్‌చార్జిలు అరవింద్, దేశెట్టి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ నవమి సందర్భంగా ఈ నెల 6న భద్రాచలంలో జరగనున్న సీతారామ కళ్యాణం మహోత్సవం సందర్భంగా భక్తులు ముందుగా బుకింగ్ చేసుకున్న వారికి సీతారాముల కల్యాణ కోటి తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే పంపిణీ చేస్తామని కూకట్ పల్లి డిపో మేనేజర్ డి.హరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్క తలంబ్రాల ప్యాకేట్ ధర రూ.151గా నిర్ణయించినట్టు తెలిపినారు. అందులో 2 ముత్యాలను కూడా ఉంటాయని వెల్లడించారు. అందుకు గాను కూకట్‌పల్లి డిపోలో సీతారామకళ్యాన తలంబ్రాల పత్రికను ఆవిష్కరణ చేశారు. ఈ మేరకు కావలసిన భక్తులు ఈ లో 9154298824 సంప్రదించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ సి.హెచ్.రమేష్ సీనియర్ అసిస్టెంట్ సి.చైతన్య , సీనియర్ అసిస్టెంట్ ఫైనాన్స్ కె. సరిత పాల్గొన్నారు.

నవతెలంగాణ-బాలానగర్

హత్య కేసులో నిందితుడికి 10 ఏండ్ల జైలు..



నవతెలంగాణ- హయత్‌నగర్

క్షణికావేశంలో భార్యా,భర్తలను హత్య చేసిన నిందతుడికి భువనగిరి కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న నిందితుడు రాసాల రాజమల్లు (42) యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023 వ సంవత్సరంలో గొర్రెల మంద లు ఊరులో రోడ్లపై వెళుతున్న సమయంలో దుమ్ముదూళి కారణంగా తరచూ జరుగుతున్న గొడవల మూలంగా ఓ వ్యక్తిపై అకస్మాత్తుగా దాడి చేసి చంపాడు. అలాగే అడ్డుకోబోయిన అతడి భార్యను కూడా చంపాడు. ఈ కేసులో యాదాద్రి భువనగిరి పీడీజే కోర్టు నేరస్తునికి పది సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 20వేల జరిమానా విధించినట్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మద్యం మత్తులో పోలీసులపై దాడి...

- వ్యక్తి అరెస్టు, రిమాండ్..



నవతెలంగాణ-హయత్ నగర్

బహిరంగ ప్రదేశంలో మద్యం తాగొద్దని పోలీసులు సూచించడంతో మద్యం మత్తులో సిబ్బందిపై దాడి చేసిన కేసులో ఓట్టి వ్యక్తిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేటకు చెందిన లిక్కి యశ్వంత్ రెడ్డి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి లోని మల్లికార్జున నగర్ కాలనీ రోడ్డులో ఈనెల 23న బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్నాడు. దాంతో గమనించిన పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్కడ తాగవద్దు అని సూచించారు. అయినా అతను అతను డ్యూ టిలో ఉన్న సిబ్బంది పైన దాడి చేసి నానా బూతు తిట్టి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించాడు. దాంతో అతనిని పోలీస్ స్టేషన్‌కు తీసుకురాగా అక్కడ కూడా నానా హంగామా చేసి సిబ్బందిని బూతు మాటలు తిట్టాడు. ఈ విషయంలో కేసు నమోదు చేసి అతన్ని రిమాండ్ తరలించినట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డుపై లాయర్ దారుణ హత్య

- చంపాపేట్‌లో ఘటన



నవతెలంగాణ-సిటీబ్యూరో/చంపాపేట్

రంగారెడ్డి జిల్లా చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఓ లాయర్‌ను దుండగుడు కత్తితో అతికిరాతకంగా హత్య చేశాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్ నేత ఎర్రబాపు ఎస్రాయిల్ సంతోష్‌నగర్‌లోని న్యూ మారుతీనగర్ ప్రాంతంలో శ్రీనివాస అపార్ట్‌మెంట్‌లో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. వారికి ఏదైనా విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అదే ప్రాంతానికి చెందిన ఎలక్ట్రీషియన్ దస్తగిరిని సంప్రదించేవారు. ఇదిలా ఉండగా అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఓ మహిళతో దస్తగిరికి వివాహేతర సంబంధం ఏర్పడింది. అయితే కొన్ని రోజుల కిందట ఆమె తన భర్తతో కలిసి స్వస్థలానికి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న దస్తగిరి.. ఆ దంపతులను ఎస్రాయిల్ దాచి పెట్టాడని భావించాడు. అతని ఇంటికి వచ్చి ఆ మహిళను హైదరాబాద్‌కు పిలిపించాలని కోరేవాడు. అలాగే ఆ మహిళ భర్తను తాను చంపబోతున్నానని, అందులో తనకు త్వరగా బెయిల్ ఇప్పించాలని కోరాడు. దానికి సదరు న్యాయవాది ఒప్పుకోలేదు. తాను న్యాయవాదినని, బ్రోకర్‌ను కాదని చెప్పాడు. అయినప్పటికీ న్యాయవాదితో దస్తగిరి వాదించేవాడు. దాంతో న్యాయవాది పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దస్తగిరికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం న్యాయవాది ఉదయం బైక్‌పై తన ఇంటికి వస్తుండగా కాపు కాచి ఉన్న దస్తగిరి కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. గాయపడిన అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మతి చెందాడు. మతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

- హైడ్రా ప్రజావాణికు 63 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావసరాలకు ఉద్దేశించిన భూమిని స్థానికంగా పలుకుబడి ఉన్న వ్యక్తులు కబ్జా చేసేస్తున్నారని వాటిని కాపాడాలని పలువురు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. పాఠశాలకు, పిల్లలు ఆడుకునేందుకు ఉద్దేశించిన స్థలాలను కూడా వదలడంలేదని వాపోయారు. ఫుట్ పాత్‌లను, సర్వీసు రోడ్డులను వదలకుండా తోపుడు బళ్ల నుంచి ఏకంగా డబ్బాలు పెట్టేసి వ్యాపారాలు చేసుకుంటున్నారని, వాటిని తొలగిస్తే ప్రదాన రహదారులకు ఆనుకుని ఉన్న నివాస ప్రాంతాలకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. చెరువుల్లో వ్యవసాయం చేసుకోవడానికి మాత్రమే పరిమితమవ్వాల్సిన శిఖం భూములలో పక్కన పట్టా భూమి సర్వే నంబరు చూపించి అనుమతులు తీసుకుని ఇళ్లు కట్టేస్తున్నారని ఫిర్యాదులందాయి. దీంతో తాము వ్యవసాయ భూమిని కోల్పోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇలా సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులందాయి.

ప్రభుత్వ స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధి కబ్జా...

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం, ఇంజాపూర్ గ్రామంలో పాఠశాలకు ఆనుకుని ఉన్న 14 గుంటల ప్రభుత్వ స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధి కబ్జా చేస్తున్నాడని ప్రజావాణికి స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే పలుమార్లు ఆయనను నుంచి భూమిని కాపాడి.. ప్రభుత్వ స్థలం అని బోర్డు పెట్టినా.. మళ్లీ అదే పని చేస్తున్నాడని వాపోయారు. పాఠశాల విస్తరణకు, పిల్లల ఆట స్థలానికి ఉపయోగపడేలా చూడాలని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదులో కోరారు. ఇదిలావుండగా మియాపూర్ - బీహెచ్ ఈ ఎల్ ప్రధాన రహదారిలో ఉన్న గంగారాం చెరువు ఎఫ్‌టీఎల్ ఎగువున ఇంటి స్థలాలున్నా, నిర్మాణానికి అనుమతులివ్వడంలేదని పలువురు వాపోయారు. మా ఇంటి స్థలం చుట్టూ ఇల్లు నిర్మించి ఉన్నాయని, గ్రామపంచాయతీ లే ఔట్‌కు ఎల్ఆర్ఎస్ కూడా కట్టించుకుని రెగ్యులరైజ్ చేశారని, తమకు మాత్రం అనుమతించడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఎఫ్‌టీఎల్ నిర్ధారించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

శిఖం భూమిని పక్కనే లే ఔట్

మేడ్చెల్ - మల్కాజిగిరి జిల్లా కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని అన్నరాయ చెరువులో తనకున్న ఎకరం శిఖం భూమిని పక్కనే లే ఔట్ వేసిన వ్యక్తి ఆక్రమించి దానిని కూడా ప్లాట్ల మాదిరి అమ్మేస్తున్నారని, ఇప్పటికే పలు షెడ్డులు వేశారని అన్నం రాజు హరిబాబు అనే వ్యక్తి హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇదిలా వుండగా మేడిపల్లి గ్రామంలోని ఊరచెరువుకు ఉన్న పాత నాలాను పునరుద్ధరించాలని పలువురు ప్రజావాణి ఫిర్యాదులో కోరారు. వరదలు వచ్చినప్పుడు తాత్కాలిక ఉపశమనం కోసం తవ్విన నాలాను కొనసాగించడం వల్ల తమ పంటపొలాలు దెబ్బతిన్నాయని పలువురు వాపోయారు. దిగువన ఉన్న 6 కాలనీలకు వరద, మురుగు ముప్పు లేకుండా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో చోరీ..

- 16 తులాల బంగారం అపహరణ



నవతెలంగాణ -హయత్ నగర్

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం లోని వైదేహి నగర్ రోడ్ నెంబర్ 7 లో నివాసం ఉంటున్న టీవీ సుబ్రహ్మణ్యం శర్మ దంపతులు ఈనెల 20న కూకట్‌పల్లిలో ఉండే వారి బంధువుల ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయం వారి ఇంట్లో పని చేసే వంట మనిషి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. దాంతో ఆమె యజమానికి ఫోన్ చేసి సమాచారం అందించగా బాధితులు విచ్చేసి బీరువాలో ఉన్న వస్తువులు చిందర వందరగా పడి ఉండడం చూశారు. బీరువాలో ఉన్న 16 తులాల బంగారం, కొంత నగదు అపహరణకు గురైందని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి దొంగతనం చేసి ఉండొచ్చని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు నిందితులు వచ్చి దొంగతనాలు పాల్పడినట్టు సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు అనుమానిస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-చంపాపేట్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ లో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు పలు సమస్యలను తీసుకువచ్చారు. కాలనీ నందు నూతన రోడ్ల నిర్మాణానికి రోడ్లు తవ్వినట్టు తెలిపారు.కానీ ఇక్కడ డ్రయినేజీ వ్యవస్థ మెరుగుపరిచాక రోడ్లు వేయాలని, అనవసరంగా ముందే రోడ్లు తవ్వడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.కావున నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాక రోడ్లు వేయాలని కోరారు. అలాగే అధికారులు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ రోడ్లు గతంలో మంజూరు చేయడమైందని, కానీ ఇక్కడ డ్రైన్స్ వ్యవస్థ సరిగ్గా లేదని తెలిసి తాత్కాలికంగా రోడ్డు నిర్మాణ పనులు ఆపినట్టు చెప్పారు. నూతన డ్రైన్స్ నిర్మాణాలు చేశాక రోడ్లు వేద్దామని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇప్పుడున్న 8 ఇంచుల డ్రైన్స్ స్థానంలో 12 ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని, అలాగే మిగిలిన మూడు గల్లీలలో ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రయినేజీ వ్యవస్థ మెరుగుపరిచాక అనంతరం నూతన రోడ్ల నిర్మాణం పనులు చేపడతామని వివరించారు. డ్రైన్స్ పనుల్లో భాగంగా ఒక వారం,పది రోజులు కొంతమేర ఇబ్బందులు జరుగుతాయి కావున కాలనీవాసులు అధికారులకు సహాయ,సహకారాలు అందించాలని కోరారు. రాబోయే రోజుల్లో ాటర్ వర్క్స్ అధికారులు రమ్యభారతి, షబ్బీర్, శ్రీహరి, శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.



నీరే మనిషి మనుగడకు ఆధారం

- హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ జి.వినయ్ కుమార్
- కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జలదినోత్సవం

నవతెలంగాణ-తుర్కయంజాల్

మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారమని, జల భద్రతతోనే భవిష్య త్ సురక్షితంగా ఉంటుందని హెచ్ఎం డబ్ల్యూఎస్ మేనేజర్ జి.వినయ్ కుమార్ అన్నారు. సోమవారం హెచ్ఎం డబ్ల్యూఎస్ సహకారంతో తుర్కయంజాల్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవాన్ని నిర్వహించారు. నీటి ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా వినయ్ హాజరై మాట్లాడుతూ నీటిని వథా చేయొద్దని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి ఫౌండేషన్ సీఈవో బానాల రవికుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ భవిత, అకౌంటెంట్ సింధూర, పాఠశాల సిబ్బంది ఎం.పద్మ, కృష్ణమాచార్యులు, మహేష్, శబానా, అనూష తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి



- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

నవతెలంగాణ- హయత్‌నగర్

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బాతరాజు నర్సింహ్మా డిమాండ్ చేశారు. సీపీఐ హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ హయత్ నగర్ మండలంలో గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన అర్హులైన వారికి వెంటనే గహాలు కేటాయించాలని, అలాగే తాజా ఇంటి సర్వే ఆధారంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 6 గ్యారంటీలను వెంటనే అమలు చేసి, మహిళా పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, వద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో పేదలు సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే పథకాలను అమలు చేయాలని సూచించారు. హయత్ నగర్ మండల కేంద్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు, 40, 70, 100 గజాల స్థలాల్లో ఇంటి నిర్మాణానికి రూ. 6 లక్షల సహాయం కూడా అందించాలన్నారు. ధర్నా అనంతరం మండల రెవెన్యూ తహశీల్దార్ జానకికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి రామావత్ సక్రు నాయక్, మండల కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

'ఎల్బీనగర్'లో 15 మంది న్యాక్ ఇంజినీర్ల తొలగింపు



నవతెలంగాణ-ఎల్‌బీనగర్

జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ పరిధిలో 15 మంది న్యాక్ ఇంజనీర్లను ప్రభుత్వం తొలగించింది. గత ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో న్యాక్ ఇంజనీర్ల వ్యవస్థను తాత్కాలికంగా తీసుకువచ్చింది. సివిల్ ఇంజినీరింగ్ చదివిన యువకులను తాత్కాలిక సిబ్బందిగా నియమించిన గత ప్రభుత్వం.. నగరంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపింది. అయితే న్యాక్ ఇంజనీర్లు గత కొంతకాలంగా అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని అనేక ఆరోపణలు రావడంతో ప్రస్తుత ప్రభుత్వం ఎల్బీనగర్ జోనల్ పరిధిలో పనిచేస్తున్న 15 మంది న్యాక్ ఇంజనీర్లను తొలగించింది. అదేవిధంగా నగరంలో 27 మంది న్యాక్ ఇంజనీర్లను ప్రభుత్వం టెర్మినేట్ చేసింది. కాప్రా ,హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్, సంతోష్ నగర్, కూకట్ పల్లి సర్కిల్‌లలో పనిచేస్తున్న 27 మంది న్యాక్ ఇంజనీర్లను ఒకేసారి ప్రభుత్వం తొలగించింది. న్యాక్ ఇంజనీర్లను నియమించిన తర్వాత కూడా నగరంలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు జరగకుండా నిరోధించలేకపోయారని ఉన్నతాధికారులు తెలిపారు. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు కోకోళ్లలుగా వెలిశాయన్నారు. న్యాక్ ఇంజినీర్లు ముందుగా నోటీసులు ఇవ్వడం తర్వాత కూల్చివేత చేపట్టకుండా భవన యాజమాన్యం తో కుమ్మక్కయ్యారని ఆరోపణలు ఉన్నాయి.

ఏఐసీసీ తరుణ్ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్‌గా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గుడ గ్రామానికి చెందిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఏఐసీసీ తరుణ్ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఏఐసీసీ విచార్ విభాగ్ చైర్‌పర్సన్ ఎంపీ గిరిజా వ్యాస్ నియమకపు పత్రాన్ని అందేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన గిరిజా వ్యాస్, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు.ప్రతి నిత్యం పార్టీ అభివద్ధి కోసం పాటుపడతానని, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కషి చేస్తానన్నారు. అందరి సహకారంతో పార్టీలో అందరిని కలుపుకుపోయి పని చేస్తానన్నారు.పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను సమన్వయం చేసుకొని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండ నిలబెట్టుకుంటానన్నారు.

భగత్ సింగ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి



- డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ-ఎల్‌బీనగర్

భగత్ సింగ్ ఆశయాలతో యువత ముందు కు సాగాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలిద్దాం యువతను కాపాడుకుందాం అంటూ డీవైఎఫ్ఐ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో పొట్టిపాక నితిన్ అధ్యక్షతన సాగర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విప్లవ యోధుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలు సాధిస్తామని, ప్రజలందరికీ విద్య వైద్యం కల్పించాలని కోరారు. ప్రయివేటు స్కూల్, కాలేజీ ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మనోన్మాదం, అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని, సోషలిజం వర్ధిల్లాలని అన్నారు. పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ నశించాలని,సమ సమాజం నిర్మాణం జరగాలన్నారు. అలాగే సాగర్ రింగ్ రోడ్డు నుంచి ఎల్బీనగర్ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పొట్టిపాక నితిన్ అధ్యక్షులుగా, గడ్డం రవీందర్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి ముత్యాలు, సహాయ కార్యదర్శిగా జి.జోషి, పవన్, తిరుపతిరావు, ఉపాధ్యక్షులుగా అరవింద, మిస్టర్ జయ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్, ఆలేటి ఎల్లయ్య కేవీపీఎస్ సర్కిల్ కార్యదర్శి బిట్రా దుర్గారావు, ప్రభాకర్, సీఐటీయూ సర్కిల్ అధ్యక్షులు ,పొట్టిపాక రామస్వామి. హమాలీ సంఘం, అధ్యక్షులు ఏదుల గోవిందు ఉపాధ్యక్షులు అంజయ్య, కోశాధికారి కుక్కముడి వెంకటయ్య, నాయకులు కాంతయ్య, ముత్యాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తాం



- కాకతీయ స్కూల్ అకాడమీ డైరెక్టర్ శ్వేతా రెడ్డి

నవతెలంగాణ- హయత్ నగర్

తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇస్తామని కాకతీయ స్కూల్ అకాడమీ డైరెక్టర్ శ్వేతా రెడ్డి అన్నారు. మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని సెంట్రల్ బ్యాంక్ కాలనీలో ఉన్న కాకతీయ పాఠశాలలో యూకేజీ నుంచి ఒకటో తరగతిలోకి ప్రవేశించే విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామని, అందులో భాగంగా పిల్లలు రకరకాల ప్రదర్శనలతో స్టేజిపై తల్లిదండ్రులు మెచ్చుకునేలా వారి ప్రదర్శన ఉందని కొనియాడారు. అన్ని రంగాలలో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించుకునేలా తమ పాఠశాలలో శిక్షణ ఇచ్చి ప్రదర్శన ద్వారా వారి నైపుణ్యాలను వెలికి తీస్తామన్నారు. ప్రిన్సిపాల్ పరిమళ, డైరెక్టర్ రవి ప్రసాద్, రాధా, జోనల్ ప్రిన్సిపాల్ రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన ఢిల్లి పబ్లిక్ స్కూల్ అధినేత కొమరయ్యను సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడి పల్లి గ్రామ మాజీ కౌన్సిలర్ ఈరెంకి వేణు కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలసి పూల బొకేను అందచేసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.
నవతెలంగాణ-బడంగ్‌పేట్

జిల్లాను క్షయ రహిత నగరంగా మార్చేందుకు అందరూ సహకరించాలి

- ప్రారంభ దశలోనే టీబీని గుర్తించి సరైన చికిత్స ఇవ్వాలి
- ప్రజల్లో అపోహలను తొలగించేందుకు విస్తృత అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీబీ రహిత తెలంగాణ, భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంతో పాటు ప్రపంచ టీబీ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ చేస్ట్ ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాలొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ కేసులను గుర్తించి త్వరగా నివేదించడం, క్షయ వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం అత్యవసరమని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను క్షయవ్యాధి రహిత నగరంగా మార్చే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలనీ, టీబీ వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడానికి ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన మోతదులో ట్రీట్‌మెంట్ ఇవ్వడం ద్వారా బాధితులు భయపడకుండా, వివక్ష లేకుండా సరైన చికిత్స పొందేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అని ఆయన తెలిపారు. టీబీ రహిత హైదరాబాద్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయివేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలన్నీ తప్పనిసరిగా తమ దగ్గర నమోదైన టీబీ కేసులను అధికారికంగా ప్రభుత్వానికి నివేదించాల్సిన బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రతి ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ప్రయివేట్ వైద్యులు టీబీ కేసులను నమోదుచేయడం కేవలం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా చట్టబద్ధమైన కర్తవ్యమని, ని- క్షయ్ పోర్టల్‌లో 150 శాతం నమోదు చేసేలా లక్ష్యం నిర్దేశించుకోని చురుకుగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా బాగా సేవలందించిన ఉద్యోగులకు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, డా. రాజేశ్వరి, డా. స్నేహ శుక్లా మాట్లాడుతూ, టీబీ వ్యాధి ప్రబలుతున్న తీరును, అంతర్జాతీయ స్థాయిలో తీసుకుంటున్న వ్యూహాలను వివరించారు. డాక్టర్ శ్రవణ్ కుమార్ చెస్ట్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల గురించి వివరించారు. టీబీ సంస్థ డైరెక్టర్ రమేష్ ప్లాన్ ఇండియా, మహావీర్ పీపీఎం ఎన్జీవో, బవ్యా హెల్త్‌కేర్ ప్రయివేట్ ప్రతినిధులు తమ సామాజిక సేవా కార్యక్రమాలను, రోగుల పునరావాసం, ప్రభుత్వ-ప్రయివేట్ భాగస్వామ్యాలపై వారి కృషిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని, టీబీ నిర్మూలనకు తమ కతనిశ్చయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు, టీబీ కేసుల నివేదికలను బలోపేతం చేయడానికి, క్షయవ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడానికి కషి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి, రాష్ట్ర మహమ్మారి శాస్త్రవేత్త డాక్టర్ రాజేశ్వరి, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ స్నేహ శుక్లా, ఛెస్ట్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, టీబీ అలర్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్, అలాగే ప్లాన్ ఇండియా ఎన్‌జీవో, మహావీర్ పీపీఎం ఎన్‌జీవో, బవ్యా హెల్త్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్, జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌టీఈపీ) సిబ్బంది పాల్గొన్నారు. జెఎంజే నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పతంగి రాజ్ భూపాల్ గౌడ్‌కు అభినందనల వెల్లువ



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బీజేపీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పతంగి రాజ్ భూపాల్ గౌడ్‌ను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్ గుల్ గ్రామశక్తి కేంద్రం ఇన్‌చార్జి, బీజేపీ సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు రాంరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు మర్రి అంజిరెడ్డి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి, అందెల ఐలయ్య యాదవ్, తోట అరవింద్ రెడ్డి, యాతం వెంకటేష్ యాదవ్, మంత్రి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మంత్రి కష్ణ, వంక ప్రభాకర్, సతీష్ నంద, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మన్నిక తెలుగు దినపత్రిక
6
హైదరాబాద్
HMDA
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

హక్కులు అడిగితే మహిళలపై లాఠీ చార్జీలా..?

- సీఐటీయూ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హక్కులు అడిగితే మహిళలపై లాఠీ చేయడం ఏంటని, ఇదేనా మార్పు రాజకీయం అంటే..? ఇదేనా ఏడో గ్యారంటీ అని సీఐటీయూ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ ప్రశ్నించారు. 25 ఏండ్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి రోగాలు వచ్చిన ప్రభుత్వ పథకాల ద్వారా కిందిస్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలు వేతనాలు పెంచాలని అడుగుతూ తమ హక్కులు అమలు చేయాలని అసెంబ్లీలో చర్చించాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తుంటే ఓర్వలేక ప్రభుత్వం పోలీసులను పెట్టి నిర్బంధాన్ని ప్రయోగించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని చెప్పారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి పునరాలోచించుకోవాలని సీఐటీయూ హెచ్చరిస్తున్నదన్నారు. గతంలో కార్మికులపై ప్రజలపై అనేక భారాలు మోపి నిరసన తెలియజేసిన ప్రజల మీద ఇలాగే నిర్బంధాన్ని ప్రయోగించిన టీడీపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు మంట కలిశాయి అని, అదే దారిలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదన్నారు. హక్కులు అడగొద్దంటుంది. నిరసన తెలియ చేయకూడదట. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వము ఒక్కసారి తిరిగి ఆలోచన చేసుకో, 6 గ్యారంటీల తోపాటు ఏడో గ్యారెంటీ కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తానని చెప్పి, అది మర్చిపోయి నావా? అని ప్రశ్నించారు. కేవలం ప్రగతి భవన్ ముందు ఉన్న భారీకేడ్లను ఇనుప కంచెలను తొలగించేస్తే ప్రజాస్వామ్యం అమలు చేసినట్లా..? ఇకనైనా కార్మికులపై నిర్బంధాన్ని ఆపి సమస్యలు పరిష్కరించాలన్నారు.

ప్రజావాణికి 98 దరఖాస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 98 దరఖాస్తులను స్వీకరించారు. సదరు అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో గృహ నిర్మాణ శాఖవి 31, పెన్షన్ 24, డీసీఎస్‌వో 4, ఇతర శాఖలకు సంబంధించినవి 39 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కదిరివన్ పలని, జి. ముకుంద రెడ్డి, డీఆర్వో ఈ. వెంకటచారి, ఆర్డీవో సాయిరాం, జిల్లా అధికారులు పవన్ కుమార్, ఆశన్న సుబ్రహ్మణ్యం, సీపీవో సురేందర్, రాజేందర్ , శ్రీరామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

అక్రమ ప్లాస్టిక్ గోదాములను తరలించాలి

నవతెలంగాణ, బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటి పరిధిలోని అనుమతిలేని ప్లాస్టిక్ పరిశ్రమలు ప్రజలకు మృత్యుకుపంగా మారాయని మరాఠ భవన్ తదితర ప్రాంతాలలోని ఉన్న ప్లాస్టిక్ గోదాంలను వెంటనే తరలించాలని జల్‌పల్లి మున్సిపాలిటి బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మాజీ ఎంపిటీసి షైక్ అఫ్జల్ అన్నారు. గ్రేటర్ లోని కాటేదాన్, గగన్ పహాడ్, పాత బస్తిలోని ప్లాస్టిక్ రసాయన పరిశ్రమలపై అక్కడి అధికారులు ఉక్కుపాదం మోపడంతో నిషేధిత పరిశ్రమలు జల్ పల్లిలో ప్లాస్టిక్ రసాయన పరిశ్రమలు పుట్ట గొడుగుల వెలుస్తున్నాయని, పరిశ్రమలకు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొంతమంది మున్సిపాలిటి సిబ్బంది సహకారం వల్ల ఈ పరిశ్రమలు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల అగ్నిప్రమాదలు జరిగి గోదాంలు బూడిదగా మారాయని మున్సిపాలిటి అధికారులు పోలీసులు ప్లాస్టిక్ రసాయన పరిశ్రమలు నెలకొలపే వారు అనుమతులు తీసుకోకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మహేశ్వరం డీసీపీ, మున్సిపల్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశానని అక్రమ పరిశ్రమల పై చర్యలు తీసు కోకుంటే , స్థానికులతో కలసి పరిశ్రమలు తరలించే వరకు ఆందోళన చేస్తానని హెచ్చరించారు.

రోగుల పట్ల నిర్లక్ష్యం తగదు..

- ఉస్మానియా ఆస్పత్రిలో ఎండ నుంచి ఉపశమనానికి షెల్టర్లు
- అన్ని విధాలా సౌకర్యాలు..
- సిబ్బందితో పరిసరాల పరిశీలన
- సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహాయ





నవతెలంగాణ-ధూల్‌పేట్

రోజూ రోజుకు పెరుగుతున్న ఎండలు.. వేడిమి దీంతో ఆస్పత్రికి వచ్చే రోగుల సహాయకులు ఇబ్బందులకు గురి కాకుండా ఉపశమనానికి మంచి నీటి, పరిశుభ్రతపై ఉస్మానియా ఆస్పత్రి ఆర్ఎంఓ 1 డాక్టర్ జయకృష్ణ, ఆర్ఎంఓ, ఆర్ఎంఓలతో కలిసి వివిధ విభాగాల ప్రాంగణ లను పర్యవేక్షించారు.

ఎండ నుండి ఉపశమనం..

ఆస్పత్రికి వైద్య సేవలకు వచ్చే రోగుల, అత్యవసర సేవలకు వచ్చే రోగుల సహాయకులు ఆస్పత్రిలోని విశ్రాంతి సెడ్లను పరిశీలించారు. అసలే పెరుగుతున్న ఎండలు, రానున్న రోజులలో మరింత వేడిమి ప్రభావం పెరిగే ప్రమాదం కనిపిస్తుంది ఈ నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. రోగుల సహయకులకు ఉన్న ఓపీ విభాగం వెనక, ఫార్మసీ పక్కన, ఖులిఖుతుభ్ షా భవనం, ముందున్న చెట్ల పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని శానిటేషన్, సెక్యూరిటీ సూపర్‌వైజర్‌లకు సూచించారు. ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, అనుమానపు వ్యక్తులు అక్కడ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

రోగులకు తగిన వైద్యం..

ప్రమాద, వివిధ అత్యవసర వైద్య సేవలతో పాటు జనరల్ చెకప్‌కు వచ్చే రోగులకు తగిన వైద్య సేవలను అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా విభాగాల లోపలి రోగుల వార్డులను, ఓ పీ విభాగాలలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తున్నారు. వైద్య చికిత్సలకు కావాల్సిన వివిధ వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మెడిసిన్ సరఫరాలను పర్యవేక్షించి తెలుసుకున్నారు. ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా అన్ని విభాగాలతో సమన్వయంతో భాధ్యతలు నిర్వర్తించాలని ఆర్ఎంఓలతో చర్చించారు. ఆస్పత్రిలో డ్రయినేజీ, మంచి నీటి సరఫరా అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

అన్ని విధాలా సౌకర్యాలు..
సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహాయ.

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం, రోగుల సహాయకులు ఎండ వేడిమి దెబ్బ తగలకుండా షెడ్ల సౌకర్యాలు ఉన్నాయి. ఆస్పత్రిలో అన్ని రకాల వైద్యం, మంచినీటి వంటి సౌకర్యాలు. రోగుల సహాయకులు ఎండ వేడిమి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

స్త్రీలు ప్రలోభాలకు లోను కావద్దు..

నవతెలంగాణ-ధూల్‌పేట్



స్త్రీలు ప్రలోభాలకు లోను కావద్దని భారత సంస్థకు చెం దిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమం విభాగానికి సీనియర్ రీజినల్ డైరెక్టర్ సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మెడోజు అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాల భాస్కర్ నేతృత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యంగా కంటికి కనిపించని సంఘర్షణ అనే అంశంపై చిత్ర ప్రదర్శన, బృంద చర్చ జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆమె విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులను ఉద్దేశించి స్త్రీలు ప్రలోభాలకు లోను కావొద్దని తమకు జరుగు తున్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ వి శ్రీదేవి మాట్లాడుతూ.. స్త్రీలు పైకి రావడం అంటే పురుషులను తక్కువ చేయడం కాదని అది మానవత్వానికి పునాది అని అన్నారు. విభాగం సభ్యురాలు అవధానం సుజాత కళాశాలలో మహిళా విభాగం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శాంతి స్త్రీల రక్షణ గూర్చి తెలియజేశారు. ఈ సదస్సులో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ నీరజ మాట్లాడుతూ.. గ్రామాలలో డ్వాక్రా సంఘాలు మహిళా సాధికారతకు నిదర్శనగా ఉన్నాయన్నారు. సీనియర్ అద్యాపకులు డాక్టర్ ఏలూరి యాదయ్య, డాక్టర్ శంకర్, డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ.. మహిళల అభ్యుదయమే సమాజ అభ్యుదయం అని అన్నారు. పానెల్ సభ్యులు వందన పాల్, ప్రాజెక్ట్ లీడర్ ఆక్ట్ ఇండియా, కర్ణాటక ప్రాజెక్ట్ మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చంద్రకాంత్ అక్క రాజు, జీఆర్‌సీ సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, కాగ్నిజెంట్ విభాగము నుండి విచ్చేసి డిజిటల్ మీడియాలో తీసుకోవలసిన జాగ్రత్తలను, మహిళా భద్రతలను వివరించారు. టి సుభాషిని లాయర్ అండ్ ఉమెన్ యాక్టివిస్ట్, స్త్రీల రక్షణకు చెందిన చట్టాలను ముఖ్యంగా ఫోక్స్ చట్టం గూర్చి వివరించారు. మనమంతా భారత పౌరులమని మనందరికీ సమాన హక్కులు ఉన్నాయని. స్త్రీని ఒక వస్తువుగా చూడ వద్దన్నారు. స్త్రీల సమస్యలకు చెందిన హెల్ప్ లైన్ నెంబర్స్ ను తెలియజేశారు. ఐసీసీ ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ప్రతి కళాశాలలో ఉండాలని ప్యానెల్ సభ్యులు సూచి ంచారు. డాక్టర్ బి చిత్తరంజన్ రావు మహిళా సాధికారత సభ్యులు ముగింపు కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసి వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

కీలకమైన సమయంలో సర్జరీ..
తల్లి బిడ్డను కాపాడిన కేర్ ఆస్పత్రి వైద్యులు..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



నాంపల్లిలో కేర్ ఆస్పత్రిలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అర్జుమంద్ షఫీ నేతృత్వంలో వైద్య నిపుణులు అత్యవసర లోయర్ సెగ్మెంట్ సిజేరియన్ సెక్షన్ (ఎల్ ఎస్ సి ఎస్) నిర్వహించి గర్భిణి శ్రీ రామ పార్వతి (33) ఆమె శిశువును విజయవంతంగా రక్షించారు. సమయానికి తీసుకున్న వైద్య నిర్ణయాలు అత్యాధునిక చికిత్సా పద్ధతులు తల్లీబిడ్డలను సురక్షితంగా ప్రసవింపజేయడంలో కీలకంగా మారాయి. శ్రీ రామ పార్వతి 7 నెలల గర్భిణిగా కేర్ హాస్పిటల్స్‌లో రెగ్యులర్ గర్భధారణ తనిఖీలు చేయించుకుంటూ ఉండగా మార్చి 17, 2025న భ్రూణం కదలికలు తగ్గిపోయినట్లు గుర్తించారు. వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించగా ధర్లో మెకోనియం కలిసినట్లు శిశువు మెడ చుట్టూ నాడిపము చుట్టుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ పరిస్థితి తల్లీబిడ్డలకు ప్రమాదకరమని గుర్తించిన వైద్యులు, అత్యవసర సిజేరియన్ సర్జరీ చేయాలని నిర్ణయించారు. ఆపరేషన్ థియేటర్‌ను తక్షణమే సిద్ధం చేయగా శిశువుకు అవసరమైన వైద్య సహాయం అందించేందుకు నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ బృందం అప్రమత్తమైంది. డాక్టర్ అర్జుమంద్ షఫీ ఆధ్వర్యంలో వైద్య నిపుణులు శస్త్రచికిత్సను ఖచ్చితత్వంతో నిర్వహించి, తల్లీబిడ్డలను విజయవంతంగా రక్షించారు. జననానంతరం, శిశువు ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు అత్యుత్తమ చికిత్స అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ అర్జుమంద్ షఫీ మాట్లాడుతూ "ప్రసూతి అత్యవసర పరిస్థితుల్లో సమయోచిత వైద్య నిర్ణయాలు , బృంద సమన్వయం ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. మా హాస్పిటల్‌లో ఉన్న ఆధునిక సౌకర్యాలు, సమర్థవంతమైన వైద్య బృందం వల్లే తల్లీబిడ్డలను రక్షించగలిగాం. మేము ప్రపంచ స్థాయి ప్రసూతి, నియోనేటల్ వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు.కేర్ హాస్పిటల్స్ హెల్త్‌కేర్ ఆపరేషన్స్ చీఫ్ ఆఫీసర్ (హెచ్‌సీఓఓ) డాక్టర్ సామీ మాట్లాడుతూ "మేము అధునాతన మాతృ సంరక్షణలో నూతన మాణదండాలు సృష్టిస్తూ, అత్యున్నత స్థాయి వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తూనే ఉంటాం. ఈ అత్యవసర ఘటనను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సమయపూర్వక వైద్య నిర్ణయాల ప్రాముఖ్యతను మేము ఉద్ఘాటించగలిగాం" అని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రజావాణి



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

ప్రజాసమస్యల పరిష్కార దిశగా ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా సాగుతుందని జోనల్ జోనల్ కమిషనర్ వెంకన్న అన్నారు. సోమవారం చార్మినార్ జోన్‌కి సంబంధించిన బస్తీ వాసులు బస్తీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జోనల్ కమిషనర్ ఆఫీస్‌కి యథావిధిగా వస్తున్నారని చాలా సమస్యలు పరిష్కరమ వుతున్నాయని కొన్ని సమస్యత్మకంగా ఉన్న పనులు జరగకపోవడానికి కారణం తెలుసుకుంటున్నామని తమ సిబ్బంది వాటిపై అలసత్వం వహించిన వాటిని తొందరగా పరిష్కారించాలని వాళ్లకు సూచనలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఒక మహిళ పారిశుధ్య కార్యక్రమంకి చెందిన తన తల్లి మరణించిందని ఆమె డ్యూటీని తనకి ఇవ్వాల్సిందిగా గత మూడు సంవత్సరాలుగా తిరుగుతున్నానని దానికి సంబంధించి ఎర్రగడ్డ మున్సిపల్ ఆఫీసులో తన తల్లి పని చేసేదని ఆమె మరణాంతరం తనకు ఆ డ్యూటీని ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని మహిళ అన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ వెంకన్న ఎర్రగడ్డ ఆఫీస్ నుండి ఎర్రగడ్డ జోనల్ ఆఫీస్ నుండి మీకు ట్రాన్స్‌ఫార్ జాబు ఉప్పుగూడ నివాసి అయినా మీకు ఇక్కడ ఉన్న మహిళకు ఇవ్వాల్సిందిగా లెటర్ తీసుకొని రమ్మన్నారు. దానికి సంబంధించి తాను ఒక లెటర్ పెడతానన్నారు ఎర్ర గడ్డ జీహెచ్ఎంసీ జోనల్ ఆఫీస్‌కు అది తీసుకొని మీరు ఇక్క డ వచ్చిన తర్వాత మీకు ఆ జాబు ఇవ్వడం జరుగుతుందన్నారు.

కచ్చా మోరీ పనులు చేయడం లేదు

లాల్ దర్వాజా గణేష్ నగర్‌కు చెందిన కచ్చానాలా పనులు గత మూడు సంవత్సరాలుగా పెండింగులో ఉన్నాయని బస్తీ ప్రెసిడెంట్ పర్వతాల రాజేందర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. పనులకు బిల్లు శాంక్షన్ చేయాలని మూడు నెలలుగా మాటే ఇచ్చి తప్పుతున్నారని తమ బస్తీ వాసుల సమస్యకు సంబంధించిన నాలా పనులకు ఫండ్స్ లేవు అంటున్నారని మైనారిటీల రోడ్డు పనులకు డ్రయినేజీ పనులకు బిల్లు ఇస్తున్నారని మా బస్తీ కి సంబంధించిన డ్రైనేజీ పనులకు మాత్రం ఫండ్స్ లేవు అంటున్నారని తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం బస్తీలోకి ఆటో రాలేక ఒక పేషెంట్ ని సరియైన సమయానికి ఆసుపత్రికి తీసుకోలేకపోలేక చనిపోయాడని. తమ బస్తికి సంబంధించిన పనుల కార్యక్రమాన్ని పరిష్కరించాలని కోరారు. దానికి సంబంధించిన ఫండ్ ఇప్పుడే రిలీజ్ చేయాలని ఆర్డర్స్ పాస్ చేసేదాకా ఇక్కడి నుంచి కదిలేదే లేదని మోరాయించి కూర్చున్నారు. దానికి సంబంధించిన జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఇది ఫైనాన్స్ ఇయర్ ఎండింగ్ కాబట్టి ఇప్పుడు ఫండ్స్ ఏమీ ఉండవు. వచ్చేనెల ఫస్ట్ వీక్ లో మీ పనులు పూర్తి చేస్తామని దానికి సంబంధించిన ఫండ్ కూడా రిలీజ్ చేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కమిషనర్ వెంకన్నతో పాటు అసిస్టెంట్ జోనల్ కమిషనర్ ఎలక్ట్రిసిటీ ఫీల్డ్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు

8

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

నవతెలంగాణ - ధూల్ పేట్

గాంధీ భవన్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సమీపంలోని మనోరంజన్ కాంప్లెక్స్ వెనుక ఓ గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు బందరాళ్లతో కొట్టి చంపినట్టు నిర్ధారణ కు వచ్చినట్టు సమాచారం. ఈ ఘటన బేగం బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గుర్తు తెలియని వ్యక్తి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సమీపంలోని మనోరంజన్ కాంప్లెక్స్ పై కిటికీ నుండి కిందికి దూకాడు. అక్కడే అద్దెకుంటున్న వారు గమనించి దొంగ దొంగ అంటి కట్టెలతో కొట్టారు. అప్పటికే పై నుంచి దూకడం తో గాయాలు కావడం, వారు గాయపరచడంతో అక్కడే మృతి చెందాడని అనుమానం. ఆ వ్యక్తి తాగిన మత్తులో వెళ్లడంతో దాడి చేశారని అందుకే మృతి చెందాడని అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. సీసీ పుటేజిలు పరిశీలించిన ఎలాంటి ఆధారాలు లభించలేదు. గుర్తు తెలియని వ్యక్తి తాగిన మత్తులో పై దుకి గాయాలైన, అదే సమయంలో కట్టెలతో కొట్టడంతో మృతి చెందాడా అని అనుమానాలు ఉన్నాయి. అనుమానస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రుణ మాఫీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో రైతులకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ రైతు రుణ మాఫీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ది బాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గ్రామంలో ఉన్న బ్యాంకు కార్యాలయంలో చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రైతు రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెంది సంఘం వారిని ప్రశ్నించడంతో చైర్మెన్ కమిటీ సభ్యులు రైతుల కోసం ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

భాగ్యనగర్ సహకార సంఘంలో రుణమాఫీ వివరాలు

మొత్తం 361 రైతులు 2,12,52,872 రూపాయలు పంట రుణాలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో 221 మంది రైతులకు రూ.1,38,72,188 రూపాయలు మాఫీ కావడం జరిగిందన్నారు. ఇంకా రుణమాఫీ కానీ రైతులు 140 మందికి 73,80,684 రూపాయలు మాఫీ జరగాల్సి ఉంద న్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మెన్ బంగారు బాబు, మేనేజర్ నారాయణ రెడ్డి, మాజీ చైర్మెన్ పెతుల పుల్లా రెడ్డి,బ్యాంకు డైరెక్టర్లు,రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్స్‌కు ఏహెచ్ఏ సర్టిఫికెషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఏహెచ్ఏ) నుంచి కాంప్రహెన్సివ్ స్ట్రోక్ సెంటర్ (సీఎస్‌సీ) సర్టిఫికేషన్‌తో నగరంలోని అపోలో హాస్పిటల్స్ దేశంలో స్ట్రోక్ చికిత్సకు నూతన ప్రమాణాన్ని నెలకొల్పింది. ప్రత్యేక స్ట్రోక్ బృందాలు, అధునాతన ఇమేజింగ్‌తో స్ట్రోక్ డయాగ్నసిస్, క్రిటికల్ కేర్‌లో అత్యవసర ప్రతిస్పందనలతో అత్యంత కఠినమైన ప్రమాణాలను అందుకోగలదని ఏహెచ్ఏ సర్టిఫికేషన్‌తో అపోలో హాస్పిటల్స్ విజయవంతంగా నిరూపించుకుంది. అత్యున్నత స్ట్రోక్-కేర్ సర్టిఫికేషన్‌ను పొందిన భారత దేశంలో మొట్టమొదటి సంస్థగా ఏహెచ్ఏ దీన్ని గుర్తిం చింది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయిం ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మాట్లాడుతూ "భారతదేశంలో మొట్టమొదటి హాస్పిటల్‌గా ప్రతిష్టా త్మకమైన ఏహెచ్ఏ సర్టిఫికెషన్ సాధించడం, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతను వెల్లడిస్తుంది. సమయం, నైపుణ్యం ప్రాణాలను కాపాడుతుందని గుర్తించిన మేం, మా శ్రేష్ఠత వినియోగంలో ఎలాంటి అవకాశాన్ని వదులుకోం. ఈ సర్టిఫికేషన్ రోగులకు వేగవంతమైన, అత్యంత ఖచ్చితమైన సంరక్షణ మార్గదర్శకాలకు హామీ ఇస్తుంది. సాధ్యమైనంత ఉత్తమంగా కోలుకునేలా చేస్తుంది. ఇది మా నిరంతర శ్రేష్ఠత సాధన, ప్రపంచ నాణ్యత, రోగి భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటాన్ని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ వి.తేజస్వి రావు మాట్లాడుతూ "ఈ ధ్రువీకరణ మేం అందించే అత్యున్నత స్థాయి సంరక్షణకు గుర్తింపు. దేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను మార్చాలనే మా ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. రోగ నిర్ధారణ నుంచి రీహాబిలిటేషన్ వరకు స్ట్రోక్ కేర్‌కు క్రాస్-డిసిప్లినరీ విధానాన్ని అవలంబించడం ద్వారా, ప్రతి రోగికీ వైకల్యాన్ని తగ్గించడానికి, కోలుకోవడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన రీతిలో రూపొందించిన వైద్య సహాయం, క్రిటికల్-కేర్ మద్దతు లభిస్తుందని మేం నిర్ధారిస్తున్నాం. వ్యూహాత్మక భాగస్వామ్యాలు, నిరంతర పరిశోధన, కమ్యూనిటీ ఔట్‌రీచ్ ద్వారా, ప్రతిచోటా రోగులు అత్యున్నత ప్రమాణాలతో చికిత్సను పొందగలిగేలా మేం స్ట్రోక్ కేర్‌ను పెంచుతున్నాం" అని అన్నారు.

మెట్రో ఆర్ట్ ఫెస్ట్‌ను ఆవిష్కరించిన ఎల్అండ్‌టీ మెట్రో

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఐజీఏ గలేరియాతో కలిసి హైదరాబాద్ మెట్రో ఆర్ట్ ఫెస్ట్ 2025ని ఆవిష్కరించినట్టు ఎల్అండ్‌టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ ప్రకటించింది. ఎర్రమంజిల్‌లోని ప్రీమియా మాల్‌లో ఈనెల 27 నుంచి 29 వరకు నిర్వహిస్తున్నట్టు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 10 గంటలకు వరకు కార్యక్రమాలు ఉంటాయనీ, ప్రవేశం ఉచితమని తెలియ జేసింది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో భారత్ నలుమూలల నుంచి వచ్చిన పది మంది ప్రముఖ కళాకా రుల ప్రదర్శనలు ఉంటాయనీ, సందర్శకులు రియల్‌టై మ్‌లో సృజనాత్మక ప్రక్రియలను వీక్షించేలా ఐజీఏ గలేరియా లైవ్ పెయింటింగ్ సెషన్లకు ఆతిథ్యమివ్వనుండటం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణ అని తెలిపింది. కళలకు సంబంధించి హైదరాబాద్‌కి ఘనమైన వారసత్వం ఉందనీ, ప్రయాణికులు, సందర్శకులకు ప్రేరణనిచ్చేలా, కళలను రోజువారీ జీవితంలో భాగం చేసేందుకు హైదరాబాద్ మెట్రో ఆర్ట్ ఫెస్ట్ తోడ్పడుతుందని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్ఎస్ఎస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఒక రవాణా మాధ్యమం మాత్రమే కాదనీ, ఇది నగర పురోగతి, ఆవిష్కరణలకు చిహ్నమనీ.. హైదరాబాద్ మెట్రో ఆర్ట్ ఫెస్ట్‌లాంటి కార్యక్రమాల ద్వారా కళలను గ్యాలరీల పరిధి నుంచి బయటకు, అందరికీ అందుబాటులోకి తేవడం, నగ రంలో సృజనాత్మకతను పెంపొందింపచేయడం తమ లక్ష్య మని ఎల్అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్ సీఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు.

విచారణకు యాంకర్ శ్యామల



- బెట్టింగ్ యాప్స్ అంశంపై విచారణ
- బెట్టింగ్ యాప్స్ అంశం కోర్టు పరిధిలో ఉండగా స్పందించలేను : శ్యామల...

నవతెలంగాణ - బంజారా హిల్స్

బెట్టింగ్ యాప్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొన్న ప్రముఖ యాంకర్ శ్యామల తనను అరెస్టు చేయొద్దనీ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. కాగా సోమవారం ఉదయం 10 గంటలకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు ఆమె హాజరయ్యారు. 12.30 గంటల వరకు విచారణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు... ఇప్పుడు ఈ అంశంపై తను మాట్లాడేలేనని తనకుకు చట్టాలపై నమ్మకం ఉందనీ పోలీసు విచారణకు పూర్తిగా సహకరిస్తానన్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ తప్పు అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ తాను దేశ పౌరాలిగా మాట్లాడుతున్నానన్నారు. నష్టపోయిన వారు ఎవరైనా ఉంటే ఆ లోటు తీర్చలేనిదనీ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇకపై బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేయబోమనీ చెప్పారు. బెట్టింగ్ యాప్స్ అంశం కోర్టు పరిధిలో ఉండగా స్పందించలేనని అన్నారు. త్వరలో అన్ని విషయాలు అధికారులు వెల్లడిస్తారని, తనను మళ్ళీ రావాలని చెప్పలేదని, ఒకవేళ పిలిస్తే తప్పకుండా హాజరవుతానని తెలిపారు.

'నేటి యువతపై భగత్ సింగ్ ప్రభావం' పై సెమినార్

నవతెలంగాణ - సిటీబ్యూరో



భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకొని దేశ యువత పైన సామ్రాజ్యవాదం, మతోన్మాదం ప్రభావం , నేటి యువతపై భగత్ సింగ్ ప్రభావం అనే అంశం పైన సెమినార్ నిర్వహిం చారు. అరుణోదయ సాంస్కృతిక సమైక్య జంట నగరాల కమిటీ, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్, డైరెక్టర్ లతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లను స్ఫూర్తిగా తీసుకొని వారి వారసత్వాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జంట నగరాల అధ్యక్షుడు కామ్రేడ్ రాకేష్, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురేష్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ మట్టా శేఖర్, ఫ్యాకల్టీ వెంకటేష్, విద్యార్థులు శివాని, జ్యోష్ణ,సాయి,సిద్ధు, తదితర విద్యార్థులు ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన వాటర్ ట్యాంకర్ డ్రైవర్..

నవతెలంగాణ - బంజారా హిల్స్

పీకల దాకా మద్యం సేవించి ట్రాఫిక్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు వాటర్ ట్యాంకర్ డ్రైవర్. పంజాగుట్ట నుంచి అమీర్ పేట వైపు వెళ్తున్న సమయంలో ఓవర్ స్పీడ్ చూసి అనుమానంతో డ్రైవర్ కు బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేయగా 325 బీ ఏ సీ పాయింట్స్ రావడంతో పోలీసులు అవాక్కయ్యారు. ట్యాంకర్ డ్రైవర్ యాదగిరి మీద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.